తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
27 సెప్టెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 107
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## దేశీయంగా మూడు సూపర్ కంప్యూటర్ల అభివృద్ధి

పరమ్ రుద్ర కంప్యూటర్లను ప్రారంభించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,
దేశీయంగా అభివృద్ధి చేసిన మూడు సూపర్ కంప్యూటర్లను ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. శాస్త్రీయ పరిశోధనల కోసం రూ. 130 కోట్లతో పుణె, దిల్లీ, కోల్‌కతాలో ఏర్పాటు చేసిన 'పరమ్ రుద్ర' సూపర్ కంప్యూటర్లను నుంచి ఆయన దిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. వాతావరణ పరిశోధనల కోసం రూ. 850 కోట్లతో రూపొందించిన హై-పెర్ఫామెన్స్

-మిగతా 2 లో




# అధికారుల తప్పిదానికి సాక్ష్యం కాళేశ్వరం

- నాణ్యత విషయంలో రాజీపడరాదు
- ఐదేళ్లకే కుప్పకూలడంతో కోట్లు వృధా
- గత ప్రభుత్వ నిర్వాకంపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్,
అధికారులు జీవితంలో ఎలాంటి తప్పు చేయకూడదో దానికి ఉదాహరణ కాళేశ్వరం ప్రాజెక్టు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ నీటి పారుదల శాఖలో కొత్తగా ఎంపికైన 700 మంది

-మిగతా 2 లో



## క్రీడారంగానికి మౌలిక సదుపాయాల కల్పన

అందుబాటులోకి స్టేడియంలు.. క్రీడా ప్రాంగణాలు
ప్రజలను క్రీడలు..వ్యాయామం వైపు మళ్లించాలి
గ్రామాల్లో కబడ్డీ వంటి ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలి
యువజన సర్వీసులు.. క్రీడల శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి,
:మౌలిక సదుపాయాల కల్పనతో క్రీడారంగానికి తిరిగి ప్రోత్సాహం అందించాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. యువజన సర్వీసులు, క్రీడల శాఖపై సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. గత తెలుగు దేశం ప్రభుత్వంలో క్రీడా

-మిగతా 2 లో

## శృతి మించుతున్న డిజే శబ్దాలు

-పండగలు పబ్బాల్లో కంట్రోల్ తప్పుతున్నారు
-రౌంట్ టేబుల్ సమావేశంలో కమిషనర్ సివి ఆనంద్



హైదరాబాద్,
డీజే శబ్దాలు శృతిమించిపోతున్నాయని.. వాటిని కట్టడి చేయాల్సి ఉందని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అన్నారు. మతపరమైన ర్యాలీల్లో డీజేపీలు, టపాసుల వినియోగంపై ఆయన రౌండ్

-మిగతా 2 లో




## ఆలయాల్లో ప్రసాదాల నాణ్యతపై ఆరా

తిరుమల వ్యవహారంతో అప్రమత్తం అయిన తెలంగాణ
విజయ నెయ్యినే వాడాలని దేవాదాయ శాఖ ఆదేశాలు

హైదరాబాద్,
తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందంటూ నిర్ధారణ అయిన నేపథ్యంలో తెలంగాణ దేవాదాయ శాఖఅప్రమత్తం అయ్యింది. రాష్ట్రంలో పలు ప్రధాన ఆలయాల్లోని లడ్డూల నాణ్యతపై టెస్టులు చేపట్టింది. ప్రముఖ దేవాలయాల్లోని నెయ్యి, ఇతర పదార్థాల

-మిగతా 2 లో



## జర్నలిస్టుల అక్రిడేషన్ 3 నెలలు పొడిగింపు

హైదరాబాద్,
రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ గడువును మరో 3 నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 30వ తేదీతో అక్రిడేషన్ కార్డుల గడువు ముగియనుంది. తదితర కారణాల వల్ల ఈ గడువును మరో మూడు నెలల పాటు పొడిగిస్తున్నట్లు ఐ అండ్ పీఆర్ అధికారులు

-మిగతా 2 లో

# ఫార్మా సిటీ రద్దు వెనుక వేల కోట్ల కుంభకోణం

- ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ దందాకు పాల్పడతే సహించం
- రైతుల నుంచి సేకరించిన భూములు తిరిగి ఇచ్చేయండి
- అతిగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తప్పవు
- మీడియా సమావేశంలో కేటీఆర్ హెచ్చరిక



రాజన్న సిరిసిల్ల,
హైదరాబాద్ ఫార్మా సిటీ రద్దు వెనుక వేల కోట్ల కుంభకోణం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది పక్కా రియల్ ఎస్టేట్ దందా అని కేటీఆర్ ఆరోపించారు. ఫ్యూటచర్ సిటీ పేరుతో రియల్ దందాకు సిఎం రేంవత్ తెరలేపారని అన్నారు. ఫార్మా సిటీని రద్దు చేస్తేఆ భూములను తిరిగి రెతులకు ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్లలోని బీఆర్ఎస్ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఫార్మా సిటీని రద్దు చేస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ చాలా స్పష్టంగా

-మిగతా 2 లో



## అవినీతి, అక్రమాలకు కేరాఫ్ బీఆర్ఎస్

- పార్టీలను విలీనం చేసుకున్న ఘనత వారిదే
- ఇప్పుడు నీతి వాక్యాలు వల్లించడం విడ్డూరం
- ఉప ఎన్నికలు రావు..వచ్చినా మేం సిద్ధం
- మాజీమంత్రి కడియం శ్రీహరి ఘాటు వ్యాఖ్యలు

జనగామ
తెలంగాణలో అవినీతి, అక్రమాలకు మారుపేరు బీఆర్ఎస్ అంటూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘాటుగా విమర్శించారు. వరంగల్ చరిత్రను కనుమరుగు చేసేందుకే జిల్లాను ఆరు ముక్కలు చేశారని చెప్పారు. జిల్లాను ముక్కలు చేయొద్దని అన్నందుకే రెండోసారి తనకు మంత్రి పదవి ఇవ్వలేదని ఆరోపించారు. స్టేషన్ ఘనపూర్‌లోగురువారం మాజీమంత్రి మాట్లాడుతూ..

-మిగతా 2 లో




## మార్కింగ్ మంటలు..

మూసీ పరివాహకంలో అధికారుల సర్వే
అధికారుల సర్వేపై స్థానికుల ఆగ్రహం
ఇక్కడి నుంచి తొలగిస్తే పోయేది లేదని హెచ్చరిక
ఇంటింటి సర్వేతో మార్కింగ్ చేపట్టిన అధికారులు

హైదరాబాద్,
రాజధానిలో మూసీ నది పరివాహక ప్రాంతాల్లో ఉద్రిక్తత నెలకొంది. భారీ పోలీసు బందోబస్తు మధ్య అధికారులు సర్వే చేపట్టారు.

-మిగతా 2 లో

## శృతి మించుతున్న డిజే శబ్దాలు

(మొదటి తరువాయి)

టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు హాజరయ్యారు. అలాగే రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే రాజాసింగ్‌తో పాటు ఎంఐఎం పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. డీజే శబ్దాలపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. డీజేలతో నివాసాల్లో వృద్ధులు ఇబ్బందులుపడుతున్నారని.. గుండె అదురుతుందని ఆందోళన చెందుతున్నారన్నారు. రానురాను డీజే శబ్దాలు శృతి మించిపోతున్నాయని.. గణెళిశ్ ఉత్సవాలతో పాటు మిలాద్ ఉన్ నబీ సమయంలోనూ డీజేలతో నృత్యాలు విపరీతమయ్యాయన్నారు. పబ్‌లలో నృత్యాలు చేసినట్లు ర్యాలీల్లో చేస్తున్నారనన్నారు. ఈ డీజేలను నియంత్రించకపోతే ఆరోగ్యాలు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ఆరోగ్య సమస్యలతో పాటు భద్రతకు సైతం ముప్పు ఉందన్నారు. డీజే శబ్దాలను కట్టడి చేయాలని అనేక సంఘాలు ఫిర్యాదు చేశాయన్నారు. ఈ క్రమంలోనే అందరి అభిప్రాయాలను తీసుకునేందుకు రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశామని.. అందుకే అన్ని వర్గాలను సమావేశానికి ఆహ్వానించామన్నారు. అందరి అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని.. ఆ తర్వాత సర్కారు చర్యలు తీసుకుంటుందని సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ 3 నెలలు పొడిగింపు

(మొదటి తరువాయి)

పేర్కొన్నారు. అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు అక్రిడేషన్ల గడువును పొడిగిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీసీ సంస్థకు అధికారులు తెలియజేశారు.

## దేశీయంగా మూడు సూపర్ కంప్యూటర్ల అభివృద్ధి

(మొదటి తరువాయి)

కంప్యూటింగ్ సిస్టమ్‌ను సైతం ప్రధాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోజును శాస్త్ర, సాంకేతిక రంగంలో చాలా గొప్ప విజయాలు సాధించిన రోజుగా పేర్కొన్నారు. సాంకేతిక విప్లవ యుగంలో కంప్యూటింగ్ సామర్థ్యం జాతీయ సామర్థ్యానికి ప్రత్యామ్నాయంగా మారిందన్నారు. సాంకేతిక, కంప్యూటింగ్ సామర్థ్యంపై ఆధారపడని రంగమంటూ ఏదీ లేదని తెలిపారు. ఈ సాంకేతిక విప్లవంలో మన వాటా బిట్స్, బైట్స్‌లో కాదు.. టెరా బైట్లు, పెటా బైట్లలో ఉండాలన్నారు. భారతదేశం సైన్స్, టెక్నాలజీ, పరిశోధనలకు ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు. సొంతంగా సెమీకండక్టర్ ఎకో సిస్టమ్‌ను నిర్మించడంతో పాటు ప్రపంచంలోని సరఫరా గొలుసులో కీలకంగా ఉన్నట్లు పేర్కొన్నారు. సైన్స్ ప్రాముఖ్యత కేవలం ఆవిష్కరణలు, అభివృద్ధి వరకే పరిమితం కారాదన్న ప్రధాని.. దేశంలో ఆఖరి పౌరుడి ఆకాంక్షలను సైతం నెరవేర్చేలా ఉండాలన్నారు.

## ఆలయాల్లో ప్రసాదాల నాణ్యతపై ఆరా

(మొదటి తరువాయి)

శాంపిల్స్‌ను అధికారులు ల్యాబ్‌కు పంపించారు. అన్ని టెంపుల్స్‌లో తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఇకపై ప్రసాదాల తయారీకి విజయ నెయ్యి, పాలనే వాడాలని దేవాదాయశాఖ ఆదేశాలు జారీచేసింది. భక్తుల మనోభావాలకు సంబంధించిన అంశం కావడంతో ఎలాంటి అపోహలకు తావివ్వకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. అన్ని ఆలయాల్లో తనిఖీలు చేపట్టాలని దేవాదాయ శాఖ ఆదేశాలు జారీ చేసింది. లడ్డూలు, పులిహోర తయారీలో వాడే నెయ్యి, యాలకుల పొడి, జీడిపప్పు, చక్కెర పాకం, బూందీ ఇతర ముడి సరుకుల నాణ్యతను పరిశీలించాలని అధికారులను తెలంగాణ దేవాదాయ శాఖ ఆదేశించింది. దేవాదాయ శాఖ ఆదేశాలతో ఈవోలు ఆలయాల్లో తనిఖీలు చేపట్టారు. నెయ్యి శాంపిల్స్‌ను హైదరాబాద్ లోని ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపించారు. కొన్ని ఆలయాల్లో ప్రత్యేకంగా టెస్టింగ్ కమిటీల ఆధ్వర్యంలో లడ్డూలను తయారుచేస్తున్నారు. వేములవాడ, యాదగిరిగుట్ట, భద్రాచలం, బాసర, హనుమకొండ భద్రకాళి ప్రసాదాల్లో వినియోగిస్తున్న నెయ్యి, ఇతర పదార్థాలను పరీక్షల కోసం ఇప్పటికే హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు అధికారులు పంపించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ప్రసాదంలో వినియోగిస్తున్న నెయ్యి శాంపిల్స్‌ను సేకరించి హైదరాబాద్‌లోని చర్లపల్లిలోని ల్యాబ్‌కు తరలించారు. యాదాద్రిలో పదేళ్లుగా మదర్?డెయిరీ నెయ్యి వాడకం జరుగుతోంది. నెలకు సుమారు 20 వేల నుంచి 25 వేల కిలోల నెయ్యిని వినియోగించడం జరుగుతుంది. భద్రాచలంలో ప్రసాదాల తయారీకి ప్రత్యేక కమిటీని నియమించారు. కాగా.. తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి ఘటన ఎంతటి దుమారం రేపిందో అందరికీ తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు ఈ విషయాన్ని తీవ్రంగా ఖండించారు.

## క్రీడారంగానికి మౌలిక సదుపాయాల కల్పన

(మొదటి తరువాయి)

రంగానికి ప్రోత్సాహం ఇచ్చామని నాడు పలు స్టేడియాలు, క్రీడా ప్రాంగణాల నిర్మాణం చేపడితే.. గత ప్రభుత్వం అన్ని పనులు నిలిపివేసిందని చంద్రబాబు నాయుడు అన్నారు. నాడు ప్రారంభమై కొంతమేర పూర్తి అయిన స్టేడియాలు, క్రీడా ప్రాంగణాలు, క్రీడా వికాస కేంద్రాల నిర్మాణాలు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అన్నారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన 35 క్రీడా వికాసకేంద్రాల పూర్తికి రూ.23 కోట్లు మంజూరు చేస్తున్నట్లు సీఎం తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను క్రీడలు, వ్యాయామం వైపు మళ్లించాల్సిన అవసరం ఉందని,.క్రీడలు అంటే కేవలం పోటీల్లో పాల్గొనే వాళ్లకు సంబంధించిన విషయంగానే చూడవద్దని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు, అన్ని వయసుల వాళ్లు కూడా క్రీడల్లో భాగస్వాములు అయ్యేలా చేయాలన్నారు. గతంలో గ్రామాల్లో కబడ్డీ, వాలీబాల్ వంటి ఆటలు ఆడేవారని?ఇప్పుడు టీవీలు, ఇతర మాధ్యమాల కారణంగా ఆ సంస్కృతి పోయిందని సీఎం అన్నారు. మళ్లీ గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తే?.ప్రజలు ఆటల వైపు మొగ్గుచూపుతారని సీఎం అన్నారు. కబడ్డీ వంటి ఆటలకు ఆటస్థలాలు అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ పనులు చేయవచ్చని తెలిపారు. ఎన్ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలు క్రీడా ప్రాంగణాల నిర్మాణానికి ముందుకు వస్తే.. వారి పేర్లు పెట్టుకునే అవకాశం కల్పించాలని సూచించారు. తద్వారా ఆయా గ్రామాల్లో క్రీడా వసతులుఏర్పాటు అవుతాయని సీఎం అన్నారు. ఆటల ద్వారా ప్రజల ఆరోగ్యం బాగుంటుందని?.ఐక్యత పెరుగుతుందని.. ఇదొక మంచి సంస్కృతిగా నిలుస్తుందని సీఎం అన్నారు.

# అధికారుల తప్పిదానికి సాక్ష్యం కాళేశ్వరం

(మొదటి తరువాయి)

అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు సీఎం చేతుల మీదగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్‌లో ఉన్న జలసౌధలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. పైఅధికారులు చెప్పారని నాణ్యత, నిబద్ధత విషయంలో ఎప్పుడూ రాజీపడొద్దని అన్నారు. నాణ్యత లోపిస్తే ప్రాజెక్టులు దీర్ఘకాలం నిలబడవు. నాణ్యతగా లేకుంటే.. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు ఇన్నేళ్లు ఉండేవి కావు. దశాబ్దాల క్రితం నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు లక్షల ఎకరాలకు నీళ్లు, విద్యుత్ ఇస్తున్నాయి. కానీ, ఐదేళ్ల క్రితం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అప్పుడే కూలిపోయింది. నిర్మాణం పూర్తి కాకముందే కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టును ఎలా అధ్యయనం చేయాలి. ఈ ప్రాజెక్టును గత పాలకులు ప్రపంచ అద్భుతంగా వర్ణించారు. కాళేశ్వరం విషయంలో ఎవరిని బాధ్యులుగా చేయాలి? క్షేత్రస్థాయిలో ఇంజినీర్లు సమర్థంగా పనిచేసి ఉంటే.. ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. నిర్మాణ సామగ్రి నాణ్యతగా లేదని ఇంజినీర్లు వెనక్కి పంపి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. ఒక దేశం గొప్పతనాన్ని చెప్పేది ఆ దేశంలోని నిర్మాణాలు, కట్టడాలే అని సీఎం అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో నీళ్లు కీలకమైన అంశమని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. నీళ్లు మన జీవన విధానంలో ఓ భాగమని.. వ్యవసాయం, నీళ్లు తెలంగాణ ప్రజల భావోద్వేగమని అన్నారు. ఏఈఈలకు ఇది ఉద్యోగం కాదు.. భావోద్వేగమని వ్యాఖ్యానించారు. అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగితే మంచి అవగాహన వస్తోందని.. క్షేత్ర స్థాయిలో తిరిగి నిర్ణయాలు తీసుకుంటే తప్పులు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని సూచించారు. నాణ్యత లోపిస్తే ప్రాజెక్టులు దీర్ఘకాలం నిలబడవని.. నాణ్యత లేకుంటే నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు ఇన్నేళ్లు ఉండేవి కావన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఈ రోజు వరకు నిలబడ్డాయని అన్నారు.. ఐదేళ్ల ముందు మన కండ్లముందే కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ మాత్రం కూలిపోయిందని బీఆర్ఎస్‌పై ్ర ÷ర్ అయ్యారు. బీఆర్ఎస్ నేతలు గొప్పలు చెప్పిన మ్యాన్ మేడ్ వండర్ ప్రాజెక్ట్ కూలిపోయిందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంచనా వ్యయం ఎందుకు పెరిగిందని ప్రశ్నించారు. తప్పులు చేయకుండా ఉండేందుకు కొత్తగా ఎన్నికైన వాళ్లకు కాళేశ్వరం ఓ ప్రయోగశాలగా అభివర్ణించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో చర్యలు తీసుకుంటే అసలు ఇరిగేషన్ డిపార్ట్ మెంటే ఉండదని కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం రూ.2 లక్షల కోట్లు సాగునీటిపై ఖర్చు చేసి ప్రాజెక్టులు పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు

# అవినీతి, అక్రమాలకు కేరాఫ్ బీఆర్ఎస్

(మొదటి తరువాయి)

ప్రజాస్వామ్య వ్యవస్థను బీఆర్ఎస్ ప్రభుత్వమే కాలరాసిందన్నారు. పదేళ్లపాటు కేసీఆర్ కుటుంబం చేతిలో తెలంగాణ బందీ అయిందని విమర్శించారు. గతంలో పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన బీఆర్ఎస్ నేతలే ఇప్పుడు కోర్టుకు వెళ్లడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యలు చేశారు. శాసనసభా పక్షాలను కలుపుకున్న చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అన్నారు. తెలంగాణ ఉపఎన్నికలు రావని.. ఒకవేళ వచ్చినా కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని వెల్లడించారు. కోర్టులు, ప్రజాస్వామ్యంపై తమకు గౌరవం ఉందని వెల్లడించారు. ఈ మేరకు సంచలన వ్యాఖ్యలు చేశారు. స్టేషన్‌ఘనపూర్‌కు ఉప ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ అని అన్నారు. ఏకంగా శాసనసభ పక్షాలను కలుపుకున్న చరిత్ర బీఆర్ఎస్‌దని వ్యాఖ్యలు చేశారు. ఇప్పట్లో ఉప ఎన్నిక రావని... వచ్చినా ఎదుర్కోవడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్‌లో ఎన్నికలు వస్తే... బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. కోర్టులపై, ప్రజాస్వామ్యంపై తమకు గౌరవం ఉందన్నారు. వరంగల్ చరిత్రను కనుమరుగు చేసేందుకే ఉమ్మడి జిల్లాను కేసీఆర్ ఆరు ముక్కలు చేశారని.. ఇది అడిగినందుకే తనకు రెండోసారి మంత్రి పదవి ఇవ్వలేదని తెలిపారు. కేసీఆర్ కుటుంబం చేతిలో తెలంగాణ బందీ అయిందని కడియం శ్రీహరి విమర్శలు గుప్పించారు. కాగా... రాష్ట్రంలో ఉపఎన్నికలు రాబోతున్నాయంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పదేపదే చెబుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కీలక అసెంబ్లీ స్థానం స్టేషన్‌ఘనపూర్‌కు త్వరలో ఉపఎన్నిక వస్తుందని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ ఎన్నికల్లో తాటికొండ రాజయ్య విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అయితే 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ విజయం సాధించింది. బీఆర్ఎస్ నుంచి కడియం శ్రీహరి పోటీచేసి విజయం సాధించారు. కానీ 2024 పార్లమెంట్ ఎన్నికల సమయానికి కడియం పార్టీకి గుడ్‌బై చెప్పేశారు. కడియం శ్రీహరికి బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కడియంతో పాటు పలువురు బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కడియం వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# ఫార్మా సిటీ రద్దు వెనుక వేల కోట్ల కుంభకోణం

(మొదటి తరువాయి)

ఎన్నికలకు ముందు చెప్పింది. ఇబ్రహీంపట్నం, మహేశ్వరంతో పాటు ఇతర వేదికల ద్వారా రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. చాలా మంది నాయకులు స్పష్టంగా చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. ఫార్మా సిటీ రద్దు అని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటనలు చేశారు. అయితే ఫార్మా సిటీ ఉన్నదా..? పోయిందా..? అని కొందరు రైతులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మా సిటీ రద్దు కాలేదు.. అట్లనే ఉందని నిన్న హైకోర్టులో పిటిషన్ వేసింది. నేను ఈ ప్రభుత్వాన్ని ఒక్కటే సూటిగా అడుగుతున్నా.. సీఎం ఎక్కడ మాట్లాడినా ఉన్న సిటీ గురించి మాట్లాడడం లేదు. ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఫోర్త్ సిటీ అని మాట్లాడుతున్నాడు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పు చేతనైతే.. నీ భాషలో చెప్పాలంటే మొగోడివి అయితే చెప్పు.. నీవు చెప్పే ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ కోసం ఒక్క ఎకరమైనా భూసేకరణ చట్టం కింద సేకరించావా..? మీరు ఒక్క ఎకరం భూమి సేకరించకపోతే, మేం గతంలో ప్రతిపాదించిన ఫార్మా సిటీ భూమే అయితే దాన్ని ఇతర అవసరాలకు ఎలా మళ్లిస్తావు..? చివరకు న్యాయమూర్తులను కూడా తప్పుదోవ పట్టిస్తున్నావు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారు అని కేటీఆర్ తెలిపారు. నువ్వు గతంలో చెప్పిన మాట ప్రకారం.. ఫార్మా సిటీని రద్దు చేసిన మాట నిజమే అయితే.. ఆ భూములను రైతులకు తిరిగిచ్చే పని చేయ్. అలా కాకుండా ఫోర్త్ సిటీ కడుతా.. ఫిఫ్త్ సిటీ కడుతా.. మా ఫోర్ బ్రదర్స్‌కు రియల్ ఎస్టేట్ దందాకు వాడుతా అంటే రైతులు ఊరుకోరు. ఏ రైతులైతే నీకు ఓటేశారు.. వారే నీ పార్టీ అంతు చూస్తారు. రేపు ప్రభుత్వం కోర్టులో స్పష్టంగా చెప్పాలి. లక్షలాది మందికి ఉపాధి కల్పించే ఫార్మా సిటీ కడుతున్నారా..? లేదా..? అదే విధంగా కోర్టు కూడా నోటీసు చేయాలని న్యాయమూర్తులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఫార్మా సిటీ కోసం ఏడేండ్లు కష్టపడి రైతులను ఒప్పించి, మెప్పించి.. నానా తంటాలు పడి సేకరించిన 14 వేల ఎకరాల్లో 64 వేల కోట్ల పెట్టుబడులు రావాలని లక్షలాది మంది ఉద్యోగ ఉపాధి అకాశాలు రావాలని ఫార్మాసిటీని ప్రతిపాదించామని కేటీఆర్ తెలిపారు. ఫార్మా సిటీ కోసం ఆనాడు సేకరించిన 14 వేల ఎకరాలు కండిషనల్ ల్యాండ్ అక్విజిషన్ కింద తీసుకున్నాము. అంటే ఫార్మా సిటీ కోసమే మేము తీసుకుంటున్నాము అని స్పష్టంగా జీవోలో పేర్కొంటూ ఫార్మా సిటీ కోసం భూములను తీసుకున్నాం. ఇవాళ ఆ భూములను రియల్ ఎస్టేట్ దందా కోసం, ఫ్యూచర్ సిటీ అనే డ్రామాల కోసం, ఫోర్త్ సిటీ అనే హంగామా కోసం, ఏఐ సిటీ అనే హడావుడి కోసం మళ్లించి దాంట్లో నుండి వేల కోట్లు నొక్కేయాలనే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇది పక్కా రియల్ ఎస్టేట్ స్కాం.. దీన్ని న్యాయమూర్తులు గమనించాలని కోరుతున్నాను. భూ దందాలను తప్పకుండా బయటపెడుతాం. ఫార్మా సిటీ విషయంలో ప్రభుత్వాన్ని అడుగుతున్నా.. ఫార్మా సిటీని కొనసాగిస్తే 14 వేల ఎకరాల్లో ఉండాలి లేదా రద్దు చేస్తే ఆ భూమి రైతులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పుడు అహంకారంతో అడ్డగోలుగా అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న అధికారులకు శిక్ష తప్పదు.. రిటైర్ అయినా రికవరీ చేయించే బాధ్యత తానే తీసుకుంటానని కేటీఆర్ హెచ్చరించారు. అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకుల్లా, కార్యకర్తల మాదిరి అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చిన్న చిన్న పల్లెలను గ్రామపంచాయతీలుగా మార్చి 54 కొత్త రేషన్ దుకాణాలు ఏర్పాటు చేశాం. ఆ రేషన్ దుకాణాలను స్థానికంగా ఉండే పొదుపు సంఘాలకు అప్పజెప్పాం. తద్వారా వారికి కొంత ఆదాయం వస్తదని అప్పజెప్పాం. మరి నువ్వేం చేశావు. ఇక్కడున్న కాంగ్రెస్ నాయకుడు తానే రాజు, తానే మంత్రి అన్నట్టు.. నేనే ప్రభుత్వాన్ని నడుపుతున్న అన్నట్టు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఆయనకు అధికారులు వంతపాడుతూ ఆగమాగం అవుతున్నారు. మొన్న ఏపీలో ఏం జరిగిందో చూడండి.. ఆలిండియా సర్వీస్ ఆఫీసర్లు కూడా సస్పెండ్ అయ్యారు. చట్టం ప్రకారం కాకుండా ఇష్టమొచ్చినట్టు చేస్తాం అంటే తప్పకుండా ఫలితం అనుభవిస్తారు. ఆలిండియా సర్వీసు ఆఫీసర్లు, పోలీసులు, ఆర్డీవోలు, కలెక్టర్లు ఎవరైనా ఫలితం అనుభవిస్తారు. చట్టం ప్రకారం, ఒళ్లు దగ్గర పెట్టుకోని పని చేయండి. ఇష్టమొచ్చినట్లు చేస్తామంటే ఊరుకోం. మరో నాలుగేండ్లలో మళ్లీ కేసీఆర్ తిరిగి వస్తరు.. మీ సంగతి తప్పకుండా చూస్తాం అని కేటీఆర్ హెచ్చరించారు.

# మార్కింగ్ మంటలు..

(మొదటి తరువాయి)

మూడు జిల్లాల పరిధిలో మొత్తం 25 ప్రత్యేక సర్వే బృందాలు పర్యాటిస్తున్నాయి. హైదరాబాద్ జిల్లా పరిధిలో 16 బృందాలు, రంగారెడ్డి జిల్లాలో నాలుగు, మేడ్చల్‌లో 5 బృందాలు సర్వే చేస్తున్నాయి. నదీ గర్భంలోని నిర్వాసితుల నిర్మాణాల వివరాలను రెవెన్యూ అధికారులు అడిగి తెలుసుకున్నారు. మూసీ నదిలో ఉన్న బఫర్ జోన్‌లోని నిర్మాణాలకు మార్కింగ్ చేస్తున్నారు. చాదర్‌ఘాట్, మూసానగర్, శంకర్‌నగర్‌లోని మూసీ పరివాహక ప్రాంతాల్లో అధికారులు సర్వే చేపట్టారు. హిమాయత్‌నగర్ తహసీల్దార్ సంధ్యారాణి ఆధ్వర్యంలో ఇది కొనసాగుతోంది. గోల్కొండ పరిధిలోని ఇబ్రహీంబాగ్ ప్రాంతంలోనూ సర్వే చేశారు. లంగర్‌హౌస్ డిఫెన్స్ కాలనీలో అధికారులు సర్వే చేస్తున్నారు. రివర్‌బెడ్‌లో నిర్మాణాలకు మార్కింగ్ చేస్తున్నారు. ఇప్పటికే 13 వేలకుపైగా ఆక్రమణలను ప్రభుత్వం గుర్తించింది. అర్హులైన పేదలకు పునరావాసం కల్పించేందుకు వివరాలు సేకరిస్తున్నారు. మూసీ సుందరీకరణలో భాగంగా నదీ పరిసరాల్లో సుమారు 40వేల ఇండ్లు చెదిరి పోనున్నాయి. కాగా, ప్రాణాలైనా ఇస్తాం కానీ.. హైడ్రా బుల్డోజర్లను రానిచ్చేది లేదంటూ మూసీ పరీవాహక ప్రాంత వాసులు హెచ్చరించారు. తమకు డబుల్ బెడ్రూం ఇండ్లు అవసరం లేదని స్పష్టం చేసారు. రూపాయి రూపాయి పోగు చేసుకొని ఇల్లు కట్టుకున్నామని చెబుతున్నారు. మూసీ వెంట ఉన్నది అందరం లేబర్లమేనని, తమను తీసుకొని ఎక్కడో వేస్తే ఏం చేసుకొని బతకాలని ప్రశ్నించారు. డబుల్ బెడ్రూం అందజేసే పక్రియకు నెలల తరబడి సమయం పడుతుందని, అప్పటి వరకు తాము ఎక్కడ ఉండాలి, ఎలా బతకాలని ప్రశ్నిస్తున్నారు. ఇన్నేండ్లలో ఎప్పుడు ఇలాంటి మనసులేని సీఎంను చూడలేదని వాపోతున్నారు. రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పే రోజులు వస్తాయని హెచ్చరించారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# చాకలి ఐలమ్మ129వ జయంతి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో తెలంగాణ వీరనారి ధీరవనిత చాకలి ఐలమ్మ గారి 129వ జయంతి సందర్భంగా పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అలాగే కోటి ఉమెన్స్ కాలేజీకి చాకలి ఐలమ్మ పేరు నిర్ణయించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటాలకి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎగ్గిడి శ్రీశైలం, ఎమ్మెస్ విజయ్ కుమార్ , సముద్రాల సత్యం,కందగట్ల నరేందర్ , పాము అనిత, ముదిగొండ శ్రీకాంత్, పోరాల్ల సతీష్, వల్లపు ఉప్పలయ్య, ఎగ్గిడి అబ్బులు,అంగిడి ఆంజనేయులు, ఆలేటి అనిల్, జట్ట సిద్దులు, ఆలేటి పాండు, జూకంటి సంపత్, శాగంటి కృష్ణ,కలకుంట్ల లోకేష్, కొన్నే మల్లేష్, మెరుగు శ్రీధర్, మన్నె సంతోష్, కాసుల భాస్కర్, రాజు, జనగాం రమేష్, పిక్క శ్రీనివాస్, మంగ ఐలయ్య, వల్లపు గణేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)పీఆర్టీయూ - టీఎస్ మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక





**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో పీఆర్టీయూ – టీఎస్ మండల సర్వసభ్య సమావేశం స్థానిక వైబిఆర్ గార్డెన్లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. పీఆర్టీయూ – టిఎస్ నూతన మండల అధ్యక్షులుగా మజ్జిగ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా జెట్ట రవీందర్, అసోసియేట్ అధ్యక్షులుగా జి వెంకన్న, మహిళ ఉపాధ్యక్షురాలుగా ఏ రామాంజమ్మ, కార్యదర్శిగా జి సైదులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకటయ్య , జిల్లా గౌరవాధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి ,పత్రికా సంపాదక వర్గ సభ్యులు బి ఉపేందర్రావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు టి గోపాల్ రెడ్డి ,కే మహాదేవరెడ్డి నిరంజన్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, పద్మా రెడ్డి ,ఆలేరు అధ్యక్షుడు జి మధు ఎన్నికల అధికారులు మోటకొండూరు మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే ఉమా శేఖర్, శ్రీపతి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి దిగ్భందం చేసిన మేకలు

**-స్వేచ్ఛ మానవులకేనా!మాకు ఉండదా! మెయిన్ రోడ్డుపైన మేకలు**
**-భయం మీకు నిర్భయం మాకు అనేలా ఉన్న మేకల గుంపు**



**తరంగాలు ఆత్మకూరు(ఎం) :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం గుండా వెళ్ళే రాయిగిరీ–మోత్కుర్ మెయిన్ రోడ్డు పైన దర్జాగా పడుకునీ ఉన్న మేకలు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నాయి. అదురుబేదురు లేకుండా ఉన్న ఈ మేకలను అదిలించేవారు లేకపోవడంతో వాటికి స్వేచ్ఛగా నడిరోడ్డుపై పడుకునీ వచ్చిపోయేవారికి కానీ, వాహనాల శబ్దానికి కానీ కదలకుండా రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్నట్లుగా ఉంది. ప్రమాదం జరిగితే బలియైపోయేది ప్రయాణికులా మేకలా భాధ్యత ఎవరిదీ? ప్రయాణికులు వాహనదారులు ఇలా రోడ్డుపై బైఠాయించి ఉన్న మేకల యాజమానులపైన ఎలాంటి చర్యలు తీసుకోరా?ప్రమాదాలు జరిగితే తప్ప అధికారులు స్పందించారా!అధికారులకు ఈ సన్నివేశాలు కన్పించటంలేదా!ఇంకనైన అధికారులు స్పందించి మేకలను ఇలా రోడ్లపైకి వదిలేసిన మేకల యాజమానులపైన చర్యలు తీసుకోవాలని మండల, గ్రామ పంచాయతీ అధికారులను కోరుతున్న చిన్న, మధ్యతరహా, భారీ వాహనాలపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు, వాహన యాజమానులు,తదితరులు కోరుతున్నారు.

# అన్ని రకాల వరి (వడ్లకు) ధాన్యానికి బోనస్ 500 రూపాయలు ఇవ్వాలి

**-సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం డిమాండ్**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల హామీలో భాగంగా ప్రతి క్వింట వరి ధాన్యానికి బోనస్ గా 500 రూపాయలు ఇస్తానన్న హామీని మాట మార్చి సన్నరకాల వరి ధాన్యానికే 500 రూపాయల బోనస్ ఇస్తానన్న ప్రకటనను వెంటనే విరమించుకొని అన్ని రకాల వరి ధాన్యానికి బోనసు 500 రూపాయలు ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం డిమాండ్ చేసినారు. గురువారం ఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని రాఘవాపురం సీపీఎం గ్రామ శాఖ మొదటి మహాసభ కురేళ్ళ యదయ్యా అధ్యక్షతన జరగా ఈ మహాసభకు ముఖ్య అతిథిగా వేముల భిక్షం పాల్గొని మాట్లాడుతూ ఆత్మకూరు(ఎం) మండలం మూసీ నీళ్లతో కేవలం దొడ్డోడ్లు మాత్రమే పండుతాయని, ఒక్క శాతం కూడా సన్న రకం (వరి ధాన్యము) వడ్లు ఈ ప్రాంతంలో పండవని మరి ప్రభుత్వమేమో కేవలం సన్న రకం వరి ధాన్యానికి మాత్రమే బోనస్సు ఇస్తామని చెప్పడం చాలా దారుణమని దీనితో ఆత్మకూరు(ఎం) ప్రాంత రైతాంగంతో పాటు మూసీ ప్రాంత రైతులంతా నష్టపోతారని వేముల భిక్షం ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ ప్రతిపాదనను వెంటనే విరమించుకొని అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వము మాదిరిగానే ఇప్పుడు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజలను రైతాంగాన్ని మోసం చేయడానికి హామీలు అమలు చేయకుండా ఉండడానికి ఏదో ఒక కుంటి సాకు ముందుకు తెస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం రైతుబంధు కింద పంట సహాయం అందిస్తే ఈ ప్రభుత్వము ఎవరికి ఇవ్వాలి ఎన్ని ఎకరాల దాకా ఇవ్వాలి అనే విధివిధానాలను రూపొందిస్తామని చెప్పడం ఇంకా ఎంతకాలం పడుతుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, అందరికీ బ్యాంకు రుణమాఫీ వర్తింపజేయాలని, పంట సహాయం అందించాలని, వరి కోత దశకు వచ్చినది కాబట్టి ధాన్యాన్ని కొనుగోలు కోసం ఇప్పటినుండే మార్కెట్లను సిద్ధం చేయాలని వేముల భిక్షం సూచించారు. ఇంకా ఈ మహాసభలో రేసు యది రెడ్డి , తుమ్మాలగూడెం నరసయ్య , కూరెళ్ల యదయ్య, ఐలయ్య, కూరెళ్ల కశామ్మా,రేసు భారతమ్మ , ఎండీ నశిద్,యూ శ్రీనివాస్, నూతన కార్యదర్శగా రేసు యాది రెడ్డిని ఎన్నుకున్నారు.

## బ్యాంక్ కాలనీవాసుల ఆర్థిక సహాయం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని బ్యాంక్ కాలనీలో బూడిద రవి గౌడ్ యువకుడు ఇటీవల మరణించడం జరిగింది. అతని కుటుంబానికి తోటి కాలనీవాసులు అందరూ కలిసి 46వేల 500 రూపాయల ఆర్థిక సాయం అందజేసి అతని కుటుంబానికి అన్ని విధాలుగా సహకరిస్తామని తెలియజేశారు . ఆర్థిక సాయం అందజేసిన కాలనీవాసులకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బొబ్బల అంజి రెడ్డి, గుండె గాని ఐలయ్య, పంజాల రామకృష్ణ, గుండె గాని సత్తయ్య, కొల్లోజు సంతోష్,జక్క శివారెడ్డి,పోతగాని మల్లేష్, మొలుగూరి కరుణాకర్ , కట్టెకొల శిమ్మయ్య,ఎలగందుల మహేష్, నర్సింహ, ఋషి,కిరణ్, క్రాంతి, నరేష్,లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయిన గుడిసె

**-ప్రభుత్వం ఆదుకోవాలని వెంకటయ్య విజ్ఞప్తి**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తుక్కాపురం గ్రామం మధిర పోసానికుంటలో కానుకుంట్ల వెంకటయ్య గుడిసె షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయింది . నిరుపేద కుటుంబానికి చెందిన కానుకుంట్ల వెంకటయ్య మాట్లాడుతూ నివాసయోగ్యమైన ఇల్లు లేకపోవడం వలన గుడిసె వేసుకొని జీవనం సాగిస్తున్నాని అది కాస్తా మొన్న కురిసిన వర్షాలకు షార్ట్ సర్క్యూట్ అయి ఉన్న గుడిసె కూడా కాలిపోయింది అని నాకు ఇల్లు కట్టించి ఇయ్యాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**-ఆదర్శ రజక సహకార సంఘం ఆత్మకూరు(ఎం)ఆధ్వర్యంలో**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
తెలంగాణ వీర వనిత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చిట్యాల (చాకలి) ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా ఆదర్శ రజక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజక సహకార సంఘం అధ్యక్షులు ఎలిమినేటి మురళీకృష్ణ, మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, యాస లక్ష్మారెడ్డి, బీసు చందర్ గౌడ్, అఖిలపక్ష నాయకులు గజరాజు కాశీనాథ్, పోతగాని మల్లేష్, కోరే వెంకన్న, నల్ల చంద్ర స్వామి, మాజీ అధ్యక్షులు ఎలిమినేటి బుచ్చయ్య, ఎలిమినేటి నరసింహ, వెల్మకన్నే సత్యనారాయణ, పాలకమండలి అంబోజు శ్రీనివాస్, ఎలిమినేటి ఎలేందర్,ఎలిమినేటి నగేష్, వెల్మకన్నే స్వామి, ఎలిమినేటి సత్తయ్య , పోతుగంటి ఉప్పలయ్య, బాసాని శంకర్ , వెల్మకన్నె ప్రశాంత్, ఎలిమినేటి రామస్వామి, ఎలిమినేటి ముత్తయ్య, ఎలిమినేటి కనకయ్య, ఎలిమినేటి వెంకటేష్, ఎలిమినేటి సత్తయ్య, ఎలిమినేటి పుల్లయ్య, ఎలిమినేటి రవి, వెల్మకన్నె మత్స్యగిరి, పైళ్ల రాములు, ఎలిమినేటి నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ ఆఫీసులో సాకలి ఐలమ్మ129వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజు ఎంపీడీఓ ఆఫీసులో వీరనారి సాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా ఎంపీడీఓ ఎస్ రాములు నాయక్, నూతన ఎంఈఓ కే మహదేవరెడ్డి, సూపరింటెండెంట్ ఎల్మీనేటి లోకేశ్వర్ రెడ్డి,ఉపాధి హామీ ఏపీఓ బి రమేష్,ఈసీ ఎస్ శ్రీనివాస్, టీఏలు జే యాదిరెడ్డి,జెట్ట నిర్మల, కంప్యూటర్ అపరేటర్ బి శ్రావణ్ కుమార్,సిహెచ్ నరేష్,మరియు ఎంపీడీఓ ఆఫీసు సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు హాజరైనారు. కార్యక్రమం అనంతరం నూతన ఎంఈఓ గా నియామకం అయ్యి భాధ్యతలు చేపట్టిన సందర్భంగా కే మహదేవరెడ్డిని ఎంపీడీఓ సిబ్బంది సన్మానించారు.

## కుమారుడి జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహించిన సుశ్రుత గ్రామీణ వైద్యులు బిఎల్ నారాయణ గౌడ్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
కుమారుడి జ్ఞాపకాలు చెరిగిపోవద్దని తలచిన కుటుంబ సభ్యులు ప్రతి ఏటా కుమారుని పేరట సేవా కార్యక్రమాలు చేపట్టారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు , మండల గౌరవ అధ్యక్షులు డాక్టర్ బి.ఎల్ నారాయణ – స్వాతి దంపతులు వారి కుమారుడు స్వర్గీయ బొడిగె సాయి కిరణ్ జ్ఞాపకార్థం వేములకొండ శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కుమారుడు తమ మధ్య లేనప్పటికీ ఆయన జ్ఞాపకాలు పదిలంగా ఉండాలని ఉద్దేశంతో ఆయన పేరిట సేవా కార్యక్రమాలు అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు

## మర్రి మొక్క నాటిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య..



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**
చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని నెక్కొండ చెరువు కట్ట మత్తడి వద్ద గ్రీన్ ఇండియా చాలెంజ్ జీవవైవిధ్య మహానంది జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య మర్రి మొక్క నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృక్షో రక్షతి రక్షితః నేడు నేను నాటినది మర్రి మొక్క మాత్రమే కానీ భవిష్యత్తు తరాలకు వటవృక్షం కావాలని, మానవాళి ప్రాణవాయువు పశుపక్ష జాతులకు గాలి,నీడ, ఫలములు అందించాలని భగవంతుని వేడుకున్నారు. అదేవిధంగా తెలంగాణ సమాజానికి చాకలి ఐలమ్మ అందించిన సామాజిక ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకొని ఆ మహనీయురాలికి వన ప్రేమికుడు సమ్మయ్య ఘన నివాళులర్పించారు.


తరంగాలు Tharangalu Daily News Paper

# కమ్యూనిస్టు ఐలమ్మ (చాకలి ఐలమ్మ)129 వ జయంతి సందర్భంగా వీరనారి ఐలమ్మకు విప్లవ జోహార్లు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ చిట్యాల ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, ఏవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి సంయుక్తంగా మాట్లాడుతూ కామ్రేడ్ ఐలమ్మ తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ , చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ వీర వనిత వీరు 1919లో జన్మించి 10, సెప్టెంబర్ 1985లో పరమ పదించారు. 1919లో వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కృష్ణాపురం గ్రామంలో ఓరుగంటి మల్లమ్మ సాయిలు నాలుగో సంతానముగా చాకలి ఐలమ్మ జన్మించింది. పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది.(అప్పటికి ఆమె వయస్సు 13 ఏడ్లు)వీరికి 5 గురు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కులవృత్తి వారికి జీవనాధారం 1940-1944 మధ్యకాలంలో విస్నూర్ లో దేశ్ముఖ్ రజాకార్ల అరాచకాలపై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది. ఐలమ్మ అగ్రకులాల స్త్రీలు దొరసానులు కూడా దొర అని పిలవకపోతే ఉత్పత్తి కులాలతో పాటు అనేక పీడన రూపాలు విరుచుకు పడేవి తమను దోర అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీ మీద తమ భర్తలను ఉసి గొల్పి దగ్గరుండి అఘయిత్యం చేయించేవారు. ఈ భూమి నాది పండించిన పంట నాది తీసుకెళ్లడానికి దొరేవ్వాడు నా ప్రాణం పోయాకే ఈ పంట భూమి మీరు దక్కించు కోగలరు అంటూ మాటల్ని తూటాలుగా మలుచుకొని దొరల గుండెల్లో బడ బగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ మల్లంపల్లి భూస్వామి కొండలరావుకు పాలకుర్తిలో 40 ఎకరాల భూమి ఉండగా ఐలమ్మ కౌలుకు తీసుకుంది. అందులో నాలుగు ఎకరాలు సాగు చేశారు. పాలకుర్తి పట్వారి వీరమనేని శేషగిరిరావుకు ఐలమ్మ కుటుంబానికి విరోధం ఏర్పడింది. బట్టలు ఉతికే ఐలమ్మ కౌలుకు తీసుకొని సాగు చేసుకుంటుంది అని విసునూరు దొర గుండాలతో ఐలమ్మ పై దాడి చేయించారనీ అన్నారు. ఆంధ్ర మహాసభ ఏర్పడింది. ఐలమ్మ ఆ సంఘంలో సభ్యురాలుగా చేరిందని కక్షగట్టిన పాలకుర్తి పట్వారి శేషగిరిరావు ఐలమ్మను కుటుంబంతో వచ్చి తన పొలంలో పనిచేయాలని ఒత్తిడి చేయడంతో పని చేయడానికి నిరాకరించింది. ఐలమ్మ కుటుంబం కమ్యూనిస్టు ల్లో చేరిందని విసునూర్ దేశ్ ముఖ్ రామ్చంద్ర రెడ్డికి ఫిర్యాదు చేశాడు. కేసులో అగ్ర నాయకులతో పాటు ఐలమ్మ కుటుంబాన్ని ఇరికించారు. అయినప్పటికీ కోర్టులో తీర్పు దేశ్ ముఖ్ కు వ్యతిరేకంగా వచ్చింది. ఐలమ్మ కుటుంబాన్ని ధాన్యం తమదేనని పంటను కోసుకు రమ్మని వంద మందిని దేశ్ముఖ్ పంపాడు. ఆంధ్ర మహాసభ కార్యకర్తలు వరిని కోసి వరికట్టలు కట్టి ధాన్యాన్ని ఐలమ్మ ఇంటికి చేర్చారు. భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, చకిలం యాదగిరిలు సైతం ధాన్యపు బస్తాలను భుజాలపై మోశారు. కొండ లక్ష్మణ్ బాపూజీ సహకారంతో ఐలమ్మకు అనుకూలంగా తీర్పు వచ్చింది. రజాకారుల ఉపసేనాధిపతి అయినా దేశ్ముఖ్ రెండుసార్లు పరాజయం పాలయ్యాడు. ఐలమ్మ ఇంటిని కూడా తగలబెట్టారు. ధనాన్ని ధాన్యాన్ని ఎత్తుకెళ్లారు, ఐలమ్మ కుమారులు ముగ్గురు పాలకుర్తి పట్వారి ఇంటిని కూల్చి అదే స్థలంలో మొక్కజొన్న పంటను పండించారు. అనేక రకాలుగా నష్టపోయినప్పటికీ ఐలమ్మ కుటుంబం ఎర్రజెండను వీడలేదు. ఈ దొర గాడు ఇంతకంటే ఇంకా నన్ను ఏ విధంగా నష్టపెట్టగలడు అని తనలో తాను ప్రశ్నించుకున్నది. నీ దొరోడు ఏం చేస్తాడురా అని మొక్కవోని ధైర్యంతో రోకలి బండ చేత బూని గుండాలను తరిమికొట్టింది. కాలినడకన వెళ్లి దొరకు సవాలు విసిరింది. ఐలమ్మ భూ పోరాటంలో విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడి చేసి ధాన్యాన్ని ప్రజలకు పంచారు. ఐలమ్మ భూ పోరాటంలో మొదలుకొని సాయుధ రైతాంగ పోరాటంలో చివరి వరకు నాలుగు వేలమంది ఉత్పత్తి కులాల వారు అమరులయ్యారు. 10 లక్షల ఎకరాలు భూ పంపిణీ జరిగింది. ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు జల్ది రాములు, జక్క దయాకర్ రెడ్డి, సుల్తాన్ పురుషోత్తం, యాస బుచ్చిరెడ్డి, బొబ్బల లాల్ రెడ్డి, మారుపాక అంజయ్య, పంజాల చంద్రమౌళి, కసర బోయిన సత్తయ్య, పంజాల వెంకటేష్, మారుపాక మల్లేష్, శ్రీరామోజు యాదగిరి, అంబోజు చంద్రయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు మారుపాక లోకేష్, మేకల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాఘవాపురం గ్రామ శాఖ కార్యదర్శిగా రేసు యాదిరెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాఘవాపురం గ్రామంలో గురువారం రోజున సిపిఎం గ్రామ శాఖ మహాసభ కూరెళ్ళ యాదయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం పాల్గొన్నారు. అనంతరం సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా రేసు యాదిరెడ్డిని ఏకగ్రీవంగా సిపిఎం గ్రామ మహాసభలో ఎన్నుకోవడం జరిగింది.

## చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన పెద్ది సుదర్శన్ రెడ్డి



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**
తెలంగాణ ఉద్యమస్ఫూర్తి, తెలంగాణ ధీర వనిత, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన చాకలి (చిట్యాల) ఐలమ్మ జయంతి సందర్భంగా తెలంగాణ భవన్ లో ఆమె చిత్రపటానికి బిఆర్ ఎస్ పార్టి రాష్ట్ర సీనియర్ నేత, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి,టి ఎస్. ఎం ఎస్ ఐ డి సీ ఎస్.మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బి ఆర్ ఎస్ పార్టి రాష్ట్ర నాయకులు, ప్రజాప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువతరం చాకలి ఐలమ్మ ను ఆదర్శంగా తీసుకోవాలి..

-ఎం సి పి ఐ యు పార్టీ మండల కార్యదర్శి జన్ను రమేష్...



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**
చెన్నారావుపేట మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ స్కూల్లో చిట్యాల ఐలమ్మ 129వ జయంతి ని ఘనంగా నిర్వహించారు.అనంతరం జన్ను రమేష్ మాట్లాడుతూ ' తెలంగాణ లో భూమికోసం.. భుక్తి కోసం.. వెట్టి చాకిరీ విముక్తి కోసం భూస్వామ్య వ్యవస్థ పైన తిరుగుబాటు చేసిన వీర వనిత చిట్యాల ఐలమ్మ అని అన్నారు.చిట్యాల ఐలమ్మతెగువను పోరాట స్ఫూర్తి గా ధైర్య శీలిగా ఉండేవారని అన్నారు.నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా విసునూరు దొర ప్రజలపై చేస్తున్న దాడుల పైన ఎదురు నిలబడిన వీర వనిత,నిప్పు కనిక చిట్యాల ఐలమ్మ అని అన్నారు.తెలంగాణ వీర వనిత ఐలమ్మ మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిందన్నారు.నేటి యువతరం ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని అన్యాయాలు,అక్రమాలపై ప్రశ్నించే గొంతుకగా ఉండాలని అన్నారు .ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ,టీచర్స్ దేవి, శిరీష,గీత,సృజన,కవిత, రాధిక,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ



**తరంగాలు ప్రతినిధి /హన్మకొండ :**
తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా హనుమకొండ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఎంబీఏ బ్లాక్ లో ఐలమ్మ చిత్రపటానికి విద్యార్థులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సమాజానికి వారు అందించిన సామాజిక ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకున్నారు.భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరీ విముక్తి కోసం పని చేసి నేటి తరానికి ఆదర్శంగా నిలిచిన వారు చాకలి ఐలమ్మ అని, తెలంగాణ తెగువను పోరాట స్ఫూర్తి ప్రపంచానికి చాటిన నిప్పు కనిక,తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు,జిల్లా బిసి విద్యార్థి సిటీ సెక్రెటరీ జితేంద్ర, హనుమకొండ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వడ్లకొండ మదన్ చంద్రబోస్, బొల్లెపల్లి కమల్ కుమార్, ప్రీతి, దీక్షిత్, కమల్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన

-తహసీల్దార్ నాగరాజు



**నర్సింహులపేట- తరంగాలు :-**
మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి తాసిల్దార్ నాగరాజు,డిప్యూటీ తహసిల్దార్ సంజీవయ్య నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమస్ఫూర్తి, తెలంగాణ ధీర వనిత, మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కల నెరవేర్చబోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం...




**తరంగాలు /ఉమ్మడి అదిలాబాద్ ప్రతినిధి/**
త్వరలోనే పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చబోతుందని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ జలీల్ అన్నారు.మంచిర్యాల జిల్లా నిన్నెల మండలం కొత్తూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ జలీల్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తుందని అన్నారు. హామీలలో భాగంగా మహిళలకు ఫ్రీ బస్సు, 500 ఫ్రీ గ్యాస్, 2 లక్షల లోపు రుణమున్న రైతాంగానికి మాఫీ చేస్తానని చెప్పి మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్నారు.వచ్చేనెల 15వ తేదీ నుంచి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలుచేసి నిరుపేదలు కలలుగంటున్న కొత్తింటి కలలను వారి కనుల ముందే చూస్తారని తెలిపారు.ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం పై పూర్తి నమ్మకం తో ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు అంబాల చంద్రయ్య, రేగళ్ల లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు.కొల్లూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు అందరు కలిసి మృతి చెందిన కుటుంబాల ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఇరు కుటుంబాలకు 16,000/-ల రూపాయల చొప్పున ఆర్థిక సహాయంగా అందజెశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన రేగళ్ల లింగం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను జనగాం రఘుపతి రెడ్డి బుధవారం పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. వారితో పాటు కొల్లూరు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కోరుకొప్పుల కిష్టయ్య, మాజీ సర్పంచ్ కోటగిరి జయమ్మ, పాల సెంటర్ చైర్మన్ గంగరాజు రామకృష్ణ, మాజీ పాల సెంటర్ చైర్మన్ దార సురేష్, గాజుల మల్లికార్జున్, కొంతంశ్యామ్ , గాజుల చంద్రయ్య, బాలరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబటి మహేందర్ రెడ్డి ని కలిసిన భరత్ చందర్ రెడ్డి



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
మహబూబాబాద్ డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డిని అమినాపురంలోని వారి స్వగృహంలో కలిశారు.ఇటీవల జరిగిన నామినేటెడ్ పోస్టులు ఆశించి భంగపడిన అంబటి మహేందర్ రెడ్డి కి భవిష్యత్తులో సరైన న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడే వారికి అధిష్టానం ఎల్లవేళలా అండగా ఉంటుందని,ముందు ముందు కూడా పార్టీ అండగా ఉండి అంబటి మహేందర్ రెడ్డి కి సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు.పార్టీ కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య చెందవద్దని ఈ సందర్భంగా కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.

## తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడిన వీర వనిత చాకలి ఐలమ్మ

**-రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీరనారి చిట్యాల ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు..**



**తరంగాలు / ఉమ్మడి అదిలాబాద్ ప్రతినిధి:**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాములు చెరువు కట్టపైన వాకర్స్ రీడింగ్ రూమ్ ఆవరణలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోదురాలు,వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఐలమ్మ చిత్రపటానికి పలువురు వాకర్స్,నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు వాకర్స్ మాట్లాడుతూ ఆధిపత్య వర్గాల పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడి మిసునూరు దొరలను గడిలో నుంచి ఉరికించి తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని ఆత్మగౌరవాన్ని కాపాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు.భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన సాయుధ పోరాటంలో పాల్గొన్న వారిలో అగ్రగన్యురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు.హైదరాబాదులోని మహిళ యూనివర్సిటీ చాకలి ఐలమ్మ పేరుతో మహిళ యూనివర్సిటీగా నామకరణం చేయడం ఐలమ్మ మునిమనవరాలుకి తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులుగా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల ప్రభుత్వానికి వాకర్స్ అసోసియేషన్,తెలంగాణ ఉద్యమకారులు కృతజ్ఞతలు తెలియజేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని నెల కోల్పాలని ప్రజా ప్రతినిధులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు, బిసి సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య,కార్యదర్శి పుప్పిరెడ్డి రాంరెడ్డి,కార్యవర్గ సభ్యులు సలహాదారులు ఓజ్జల మనోహర్ ,నందిని ట్రేడర్స్ రెడ్డన్న, సత్యనారాయణ,పర్వతాలు యాదవ్,సోమన్న,అశోక్,టైలర్ శంకర్,శ్యాంసుందర్ ఎన్ శంకర్,విశ్వం టీచర్స్, రామస్వామి,ఓడేటి కృష్ణారెడ్డి,మహిళా వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవం





**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండలంలోని కల్వల గ్రామంలోని 1వ అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషణ మాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు సంవత్సరాలు దాటిన పిల్లలకు అక్షరాభ్యాసం చేపట్టారు. సూపర్వైజర్ ప్రేమ జ్యోతి అధ్యక్షతన నిర్వహించడం సమావేశంలో గ్రామ ప్రత్యేక అధికారి బండారు నరేందర్ మాట్లాడుతూ గర్భిణీలు పోషకాలు కలిగిన ఆహారాన్ని స్వీకరించాలని, మూడు సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలో లభించే పోషకాలు కలిగిన బాలామృతం తదితర ఆహారాలను అందజేయాలని సూచించారు. అనంతరం గర్భిణీలు, బాలింతలకు రాగులు, సజ్జలు వంటి పోషకాలతో తయారుచేసిన వంటకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్వల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరారెడ్డి, ఆర్ బి ఎస్ కే డాక్టర్ శివరాం, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను ప్రభుత్వం వెంటనే మార్చాలి

**-మాటూరి బాలరాజు**
**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**




**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను ప్రభుత్వం వెంటనే మార్చాలని త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్పుకోసం జరుగుతున్న పోరాటంలో రైతులందరూ ఐక్యంగా పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజుబుధవారం మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ 18 వ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు చిన్న,సన్నకారు రైతులను పొట్టగొట్టే త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను మారుస్తామని హామీలు ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మారుస్తూ రైతులను మోసం చేస్తున్నాయని ప్రభుత్వాలు వెంటనే మార్చాలని డిమాండ్ చేశారు.త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్పు విషయంలో మొండిగా వ్యవహరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడేందుకు రైతులందరూ రాజకీయాలకతీతంగా ఐక్యం కావాలని ఆయన పిలుపు నిచ్చారు.స్థానిక జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు మరియు భువనగిరి ఎంపీ లు అలైన్మెంట్ మార్పు కోసం రైతులతో కలిసి కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ ఉద్యమించాలన్నారు రైతులందరూ రాజకీయాల కోసం ఆలోచిస్తూ కూర్చుంటే నష్టపోయేది రైతులేనని త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్పు కోసం జరుగుతున్న పోరాటంలో రైతులందరూ ఐక్యమై అలైన్మెంట్ మార్పు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ ఉద్యమంలో సిపిఎం మరియు రైతు సంఘం అగ్ర భాగాన నిలబడుతుందని తెలిపారు.సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల లోపు రుణమాఫీ కాని వారందరికీ వెంటనే రుణమాఫీని వర్తింపజేయాలని అర్హులైన పేదలందరికీ తక్షణమే ఐదు లక్షల రూపాయల ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వర్కట్పల్లి నేలపట్ల గ్రామాల మధ్యన అసంపూర్తిగా ఉన్న ఒక కిలోమీటర్ బిటి రోడ్డు వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ మహాసభకు గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించగా మహాసభలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ పాల్గొని మాట్లాడారు శాఖ కార్యదర్శి మెట్టు రవీందర్ రెడ్డి నాయకులు చేగూరి నరసింహ, మాదుగుల వెంకటేశం,ఆకుల మరయ్య,రొండి మల్లేశం,గోగు కిష్టయ్య,కళ్లెం విజయలక్ష్మీ,చేగురి రాములు,మెట్టు లక్ష్మమ్మ,సిర్పంగి స్వప్న,మాదుగుల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాసాని వెంకటేష్ కిడ్నీ ట్రాన్స్ప్లాంటేషన్ కు గతంలో 5 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు

**-ప్రస్తుతం మరో 2 లక్షల 50 వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు**
**-అందజేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడపర్తి గ్రామానికి చెందిన కాసాని వెంకటేష్ గత కొంతకాలంగా కిడ్నీ సమస్యలతో బాధపడుతుండగా గత మూడు నాలుగు నెలల క్రితం అతని తల్లి తనకు కిడ్నీ ఇవ్వడానికి ముందుకు రావడంతో అప్పటి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి కింద 5 లక్షల రూపాయల ఎల్ ఓ సి చెక్కును స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేసిన విషయం అందరికీ తెలిసిందే. కాసాని వెంకటేష్ మధ్య తరగతి కుటుంబం కావడంతో ఖర్చులు అధికంగా పెరగడంతో మరో 2 లక్షల 50 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ఓసి చెక్కను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం రోజు అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నప్పుడు ఈ ఎల్ ఓ సి చెక్కు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడపర్తి తాజా మాజీ సర్పంచ్ ఎలమినేటి కృష్ణారెడ్డి , భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు , జిన్నా సత్తయ్య , బాబు రావు , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మహిళ వీరత్వాన్ని ప్రపంచానికి చాటిన యోధురాలు ఐలమ్మ.



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో ఆరవ వార్డు ఇందిరమ్మ కాలనీ లో చాకలి ఐలమ్మ 129వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆరో వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటకృష్ణ ,రజక సంఘం సీనియర్ నాయకులు పాతనబోయిన వెంకటయ్య వారు మాట్లాడుతూ వీరనారి చాకలి ( చిట్యాల) ఐలమ్మ అంటేనే పోరాట స్ఫూర్తికి ప్రతీక .తెలంగాణ రైతాంగ పోరాటంలో ఆమె చూపిన తెగువ మనందరికీ ఆదర్శం .తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో నిత్య స్మరణీయురాలు .ఐలమ్మ బహుజనుల పెద్ద ఎత్తున ఉద్యమంలో భాగస్వామ్యం కావటానికి ఆమె స్ఫూర్తి .ఉద్యమ పోరాటాల్లో మహిళ పాత్ర అసహనమైనది చాటి చెప్పి న ఐలమ్మ .ఇవాళ ఆమె జయంతి సందర్భంగా ఆ మహనీయురాలని స్మరించుకోవడం గొప్ప అవకాశం .సబ్బండ ప్రజలు ప్రత్యేక చొరవతోఐలమ్మ గారి జీవిత చరిత్రను పాఠశాల విద్యలో పాఠ్యాంశంగా చేర్చారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు రజక సంఘం అధ్యక్షులు దూదిగామ పిచ్చయ్య .రజక సంఘం నాయకులు రాచూరి బిక్షం ,వడ్డెబోయిన సురేష్, వట్టికూటి శ్రీనివాస్ ,కొమరాజు నాగరాజు ,రాచకొండ చంద్రయ్య ,శ్రీను, మొదలగు వారు పాల్గొన్నారు.

## వీర వనిత చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా పండ్ల పంపిణీ

**-తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ జిల్లా ఇన్చార్జి గట్టికొప్పుల శ్రీనివాస్**




**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ అధికారులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర జిల్లా ఇన్చార్జి గట్టికొప్పుల శ్రీనివాస్,రజక సంఘం నాయకులు పాల్గొని ఆమె చిత్ర పటానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం జిల్లా రజక నాయకులందరూ కలిసి స్థానిక రాయగిరి సహృదయ అనాథ ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని,చాకలి ఐలమ్మ సాయుధ పోరాటాన్ని ఏనాటికి మరువలేనిది అన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళా మణులు అందరూ కూడా ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. రత్నపురం పద్మ,జూపల్లి నాగేష్, సిరికొండ శివకుమార్,మరికుక్కల శీను,బొజ్జ శ్రీనివాస్,బొజ్జ సాంబెష్, నమిలే శ్రీశైలం,మద్రిపల్లి శీను,బొల్లారం జహంగీర్,సిరికొండ ఉపేందర్,బొమ్మాయి పల్లి పెంటయ్య తదితర రజక నాయకులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు

**-చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తాం**



**తరంగాలు/నడికూడ**
భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యెదురాలు ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా గురువారం రోజున నడికూడ రజక సంఘం ఆధ్వర్యంలో రజక కమిటీ హాల్ నందు ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల సమితి రాష్ట్ర కో కన్వీనర్ దురిశెట్టి చంద్రమౌళి (చందు)రజక సంఘం గ్రామ అధ్యక్షుడు దురిశెట్టి రాజయ్య ఉపాధ్యక్షుడు గొల్లపెల్లి మహేందర్, కోశాధికారి పోచనపల్లి వెంకటేష్, గౌరవ అధ్యక్షులు వైనాల సారయ్య, ఉప్పుల సాయిలు, నాయకులు కుడ్ల మహలాల్ రావు, గోనెల శరత్, తల్లా నవీన్, రజక సంఘం నాయకులు రవి, చంద్రమౌళి, సంపత్, సంతోష్, కుమారస్వామి, ఐలయ్య, వీరస్వామి, సంపత్, శ్రీకాంత్, శ్రీనివాస్, లక్ష్మి, కిరణ్, సంతోష్, చంద్రశేఖర్, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సజావుగా ఓపెన్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**
**-అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 9 వరకు ఓపెన్ టెన్త్,ఇంటర్ పరీక్షల నిర్వహణ**
**-తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ అన్నారు.గురువారం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఓపెన్ స్కూల్ సొసైటీ టెన్త్,ఇంటర్ పరీక్షల షెడ్యూల్,జిల్లాలో పరీక్ష రాస్తున్న విద్యార్థుల సంఖ్య,పరీక్ష నిర్వాహణకు చేస్తున్న ఏర్పాట్లు తదితర అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 9 వరకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలకు జిల్లా నుంచి 340 మంది టెన్త్ అభ్యర్థులు,373 మంది ఇంటర్ అభ్యర్థులు హాజరు కానున్నారని,ఈ పరీక్షలను సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఖమ్మంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను ఓపెన్ 10వ తరగతి పరీక్షలు,రిక్కాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఇంటర్ పరీక్షల నిర్వహణకు పరీక్ష కేంద్రాలుగా ఎంపిక చేశామని,ఈ పరీక్షా కేంద్రాలలో అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు.ఓపెన్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్లలో జరుగుతాయని అన్నారు.ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఒక సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రం పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని,జిరాక్స్ షాప్ లను మూసి వేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రం వద్ద అవసరమైన భద్రత కల్పించాలని,ప్రశ్న పత్రాల తరలింపుకు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు తెలిపారు.పరీక్షా కేంద్రం వద్ద ఏఎన్ఎంతో ఓఆర్ఎస్,ఇతర మందులతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని వైద్యారోగ్య శాఖ అధికారికి సూచించారు.పరీక్ష కేంద్రాల రూట్ లలో అవసరమైన మేర ఆర్టీసీ బస్సులను నడపాలని అన్నారు.పరీక్షలు పూర్తయిన తర్వాత ప్రతి రోజు పరీక్షా సామాగ్రిని తరలింపు చేయాలని అదనపు కలెక్టర్ పోస్టల్ అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందజేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన త్రాగునీరు,పారిశుధ్య సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కె.రవిబాబు,ఉప జిల్లా వైద్యాధికారి డా. బి.సైదులు,ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ ఏ.సంపత్ కుమార్, పోలీస్ ఇన్స్పెక్టర్ కె.సతీశ్,జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ ఏ.సి.జి.ఈ.కె.ధన,జిల్లా కో ఆర్డినేటర్ టాస్ ఎం.పాపరావు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కతర్ సాల గ్రామంలో ఘనంగా అంగన్వాడీ పోషక మహోత్సవ కార్యక్రమం



**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్** చెన్నూర్ మండలం చెన్నూరు ప్రాజెక్ట్ లోని, కిష్టంపేట సెక్టార్ లో గల కత్తర్ సాలా అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ మాధవి మేడం ఆధ్వర్యంలో పోషక మహోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాధవి మేడం మాట్లాడుతూ..పోషకా ఆహారం సరైన పోషణ ఆహర విలువల గురించి, బాలింతలకు, పిల్లలకు, రక్తహీనత, గురించి అవగాహన కల్పించారు. పరిశు భ్రత, గురించి తెలియజేశారు. సరైన పోషకాహారం. తీసుకోవాలని సూచించినారు, పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తోందిని, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇతర సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, పోషక అభియాన్ కే కోఆర్డినేటర్ సార్, అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్లు సిబ్బంది. 3GH సంఘ సభ్యులు మహళలు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## తాగిన మైకంలో తలకు గాయమై వ్యక్తి మృతి



గురువారం ఉదయం సుమారు 6.30 గంటల సమయంలో కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన పుచ్చకాయల సంపత్ రెడ్డి అను వ్యక్తి త్రాగిన మైకంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపంలో రోడ్డు పక్కన ప్రమాదవశత్తు పడిపోగా తలకు తీవ్ర గాయం కావడంతో అంబులెన్సులో మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ మరణించాడని కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు. మృతుడి తండ్రి రామయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై వివరించారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**తరంగాలు ప్రతినిధి/జఫర్గడ్:** మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మాజీ ఎంపీటీసీ జ్యోతి రజిత యాకయ్య కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా అధ్యక్షులు రాపర్తి యాకయ్య హాజరై మాట్లాడుతూ ఐలమ్మ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సోదరులు మాదరాజు పిచ్చయ్య, జ్యోతి, సోమయ్య, నల్ల తీగల రవి, నల తీగల శ్రీను, సారంగము, కోమల, స్వామి, యాకయ్య, ఉపేందర్,సిరికొండ యాకయ్య, నల్ల తీగల సాయిలు, రాజు, నరసింహ, గుడి కందుల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో సమాజంలో సమానత్వం సాధ్యం

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం**
**-వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** విద్యతో మాత్రమే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా,వైరా రోడ్డులో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి. శ్రీజ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ..మహనీయుల జయంతి వేడుకల సందర్భంగా వారి జీవితం నుంచి మనం ఏం నేర్చుకోవాలనే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. సమాజంలో మార్పు కావాలని, నవ సమాజ నిర్మాణం కావాలని ప్రతి ఒక్కరు ఆశిస్తారని,కాని ఆ దిశగా పని చేసిన గొప్ప వ్యక్తుల్లో చాకలి ఐలమ్మ ఒకరని కలెక్టర్ అన్నారు.మన చుట్టూ సమాజంలో ఎక్కడైనా దౌర్జన్యాలు, దుర్మార్గాలు జరుగుతుంటే దానిని మనమే ఆపాలని,సామాన్యులు కూడా అసామాన్యమైన పనులు చేయగలరని చాకలి ఐలమ్మ నిరూపించారన్నారు. చైతన్యంతో ఎవరైనా నవ సమాజం నిర్మాణం కోసం కృషి చేయవచ్చని తెలిపారు.ప్రపంచంలోనే భారత దేశం అతి గొప్ప దేశమని,ఇక్కడ ప్రతి ఒక్కరూ సమానమని మనం ముందుగా భావించాలని, కుల,మత,ప్రాంత, వర్ణ మొదలగు భేదాలను తొలగించాలని,దీని కోసం చదువును ఆయుధం చేసుకోవాలని విద్యతో మాత్రమే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని కలెక్టర్ అన్నారు. విద్య మహిళలకు చాలా కీలకమని, పాఠశాలల సందర్శనలో బాలికలు అధికంగా కనపడ్తుండటం చాలా సంతోషంగా ఉందని, నవ సమాజ నిర్మాణం కోసం ఆ బాలికలే బాటలు వేస్తారని కలెక్టర్ తెలిపారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి. శ్రీజ మాట్లాడుతూ...చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత అని అన్నారు.నేటి సమాజంలో కత్తి కంటే కలం (పెన్ను) గొప్పదని,ప్రతి ఒక్కరికి చదువు యొక్క ప్రాముఖ్యత తెలిసిందని అన్నారు.మన భవిష్యత్తు తరాలు మరింత సురక్షితంగా,మంచి వాతావరణంలో జీవనం గడపాలని,మనం పడిన ఇబ్బందులు వారు పడవద్దని ఆశిస్తూ మనమంతా పనిచేయాలని అన్నారు. ప్రజలకు ఉన్న ఇబ్బందులను తొలగించేందుకు అధికార జిల్లా యంత్రాంగం 24 గంటలపాటు అందుబాటులో ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి. జ్యోతి, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, ఎస్సీ సాధన కమిటీ అధ్యక్షురాలు కే.శ్రీలక్ష్మి,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దుంపటి నగేష్,బీసీ సంఘం అడ్వకేట్ మేకల సుగుణారావు,కల్లుగీత సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి అంజయ్య, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు పిండిప్రోలు రామ్మూర్తి,చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటప్పయ్య, ప్రొఫెసర్ డా.బి.వి. రాఘవులు, రజక సంఘం జక్కుల వెంకట రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేంకటేశ్వర్లు, తుపాకుల వెంకన్న, యడవల్లి భాస్కర్,బిసి సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక గుమ్మంగా ఖమ్మం ఖిల్లా

**-ఖిల్లా పై శరవేగంగా రోప్ వే నిర్మాణం పనులు**
**-పాలేరు,వైరా రిజర్వాయర్లలో బోటింగ్ రిక్రియేషన్**
**-దక్షణా అయోధ్య భద్రాద్రికి ఆధ్యాత్మిక శోభ**
**-పర్యాటక అభివృద్ధి సమీక్షలో మంత్రి తుమ్మల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఉమ్మడి ఖమ్మం జిల్లాను పర్యాటక గుమ్మంగా తీర్చిదిద్దుతామని,ఖమ్మం ఖిల్లా కు పూర్వ వైభవం తీసుకొచ్చేలా కిల్లా అభివృద్ధి చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం సెక్రటేరియట్ లో పర్యాటక అభివృద్ధిపై, ఖమ్మం జిల్లాలో నిర్మించతలపెట్టిన రోప్ వే పనులపై తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి,ఎండీ ప్రకాశ్ రెడ్డి తో మంత్రి తుమ్మల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా పై రోప్ వే నిర్మాణ పనులు శరవేగంగా చేపట్టాలన్నారు.రోప్ వే బ్రిడ్జి లోయర్ పాయింట్ దగ్గర పార్కింగ్ కోసం,యంత్రాల తరలింపు కోసం స్థలం విశాలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.లోయర్ పాయింట్ నిర్మాణానికి లకారం చెరువు పరిసర ప్రాంతం అనువుగా ఉంటుందని, ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు.టూరిజం హబ్ గా ఖమ్మం ఖిల్లా ను మార్చాలన్నారు.నిధులను సమకూర్చే బాధ్యత తాను తీసుకుంటానన్నారు.రోప్ వే తో పాటు అమ్యూస్ మెంట్ పార్కులు,హోటళ్ల నిర్మాణాలు,వాటర్ ఫాల్స్, హాళ్ళ నిర్మాణం రెండో దశలో చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్ ,ఖమ్మం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దక్షిణ అయోధ్య భద్రాద్రి లో ఆధ్యాత్మిక శోభ వెల్లి విరిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. భద్రాద్రిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.కిన్నెరసాని ప్రాజెక్టు అభివృద్ధి వస్తువుల కల్పనకు కృషి చేస్తామన్నారు ఖమ్మం జిల్లాలో టెంపుల్ టూరిజం,ఎకో టూరిజం, వైజ్ఞానిక యాత్రలకు శ్రీకారం చుడుతామన్నారు. నేలకొండపల్లి బౌద్ధ స్తూపం భక్త రామదాసు ధ్యాన మందిరం,కుసుమంచి శివాలయం టూరిజం సర్క్యూట్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు మంత్రి వివరించారు. టూరిజం కార్పోరేషన్ ఎండి మాట్లాడుతూ,రోప్ వే పనులకు సంబంధించి ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు.వాటి నిర్మాణ పనులు చేపట్టడానికి ఈ రంగములో పేరెన్నికగన్న సంస్థలను సంప్రదించడం జరిగిందన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి...

**-వలస ఆదివాసి చింతల పాడు గ్రామంలో పర్యటించిన ఏడూళ్ళ బయ్యారం ఎస్ఐ రాజ్ కుమార్...**





**పినపాక/తరంగాలు:** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఏడూళ్ళ బయ్యారం ఎస్ఐ రాజ్ కుమార్ అన్నారు.గురువారం పినపాక మండల పరిధిలోని చింతలపాడు వలస ఆదివాసి గ్రామం లో ఏడూళ్ళ బయ్యారం ఎస్ఐ రాజ్ కుమార్ స్పెషల్ ఫోర్స్ బృందం తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి వలస ఆదివాసి ప్రజలను కలిసి వారి య్నొక్క సమస్యలను, వారి ఆరోగ్య పరిస్తితిలను అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య వచ్చినా ,ఏ కష్టం వచ్చినా వెంటనే తనను కలిసి చెప్పుకోవచ్చు అని అన్నారు.అనంతరం గ్రామస్థులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ మీ గ్రామాలలో చుట్టూ ఎవరైనా కొత్త వ్యక్తులు ,అనుమానిత వ్యక్తులు కనపడితే మాకు సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజ్ కుమార్, స్పెషల్ ఫోర్స్ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ ఎత్తివేయండి

**-కమీషనర్ కు సి.పి.ఐ వినతి**
**-సమయం ఇవ్వండి ప్రత్యామ్నాం చూస్తాం: కమీషనర్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** రావర్తనగర్ బి.సి. కాలనీ వద్ద ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ తో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అక్కడి నుంచి దంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాలనిసిపిఐ ఆధర్యంలో కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ ఆగస్త్యా కు వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం నగరంలోని 60వ వార్డులో ఏర్పాటు చేసిన డంపింగ్ యర్డుకు న నగరం లో ని వ్య ర్థాలను తరలిస్తున్నారని దీని వలన రోగాలు వ్యాపించడంతోపాటు భూగర్భ జాలాలు సైతం కలుషితమై రోగాలు వ్యాప్తి చెందుతున్నాయని వినతిపత్రంలో తెలిపారు. చిన్నపిల్లలకు చర్మ



సంబంధిత వ్యాధులు వస్తున్నామని ఆసుపత్రులు వ్యర్థాలను సైతం ఇక్కడికి తరలిస్తున్నారని వారు తెలిపారు. ఇటీవల వరదల వలన ఏర్పడిన బురధమ సైతం ఇక్కడికే తరలిస్తున్నారని దీనితో టి. ఎస్.జి.ఓస్ కాలనీ,ధానవాయిగూడెం కాపర్తినగర్ బి.సి. కాలనీ,రామన్నపేట,రమణ గుట్ట,గౌడన్న కాలనీలలో నివసిస్తున్న వేలాది మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తక్షణం దర్యలు తీసుకోవాలని కోరారు.ఇందుకు స్పందించిన మున్సిపల్ కమీషనర్ ఆర్మ స్పందిస్తూ రావర్తినగర్ డంపింగ్ యార్డను త్వరలో మూసివేస్తామని, ప్రత్యామ్నయ స్థలాలను చూస్తున్నామని ఆయన తెలిపారు. విసతి పత్రం సమర్పించిన వారిలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ మహ్మద్ మౌటానా, ఖమ్మంనగర కార్యదర్శి ఎస్.కె.జానిమియా,సి.పి.ఐ జిల్లా కార్యవర్గసభ్యులు పోటు కళావతి, తాది వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు బోడ వీరన్న, తా నిర్మల గాదె లక్ష్మినారాయణ, కరకణాల బాబు, సోమయ్య, బానోత్ చందర్,బోగా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో సమాజంలో సమానత్వం సాధ్యం

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం**
**-వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టం**





**తరంగాలు/ఖమ్మం టౌన్/** విద్యతో మాత్రమే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా, వైరా రోడ్డులో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మహనీయుల జయంతి వేడుకల సందర్భంగా వారి జీవితం నుంచి మనం ఏం నేర్చుకోవాలనే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. సమాజంలో మార్పు కావాలని, నవ సమాజ నిర్మాణం కావాలని ప్రతి ఒక్కరు ఆశిస్తారని, కాని ఆ దిశగా పని చేసిన గొప్ప వ్యక్తుల్లో చాకలి ఐలమ్మ ఒకరని కలెక్టర్ అన్నారు.మన చుట్టూ సమాజంలో ఎక్కడైనా దౌర్జన్యాలు, దుర్మార్గాలు జరుగుతుంటే దానిని మనమే ఆపాలని, సామాన్యులు కూడా అసామాన్యమైన పనులు చేయగలరని చాకలి ఐలమ్మ నిరూపించారన్నారు. చైతన్యంతో ఎవరైనా నవ సమాజం నిర్మాణం కోసం కృషి చేయవచ్చని తెలిపారు. ప్రపంచంలోనే భారత దేశం అతి గొప్ప దేశమని, ఇక్కడ ప్రతి ఒక్కరూ సమానమని మనం ముందుగా భావించాలని, కుల, మత, ప్రాంత, వర్ణ మొదలగు భేదాలను తొలగించాలని, దీని కోసం చదువును ఆయుధం చేసుకోవాలని, విద్యతో మాత్రమే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని కలెక్టర్ అన్నారు. విద్య మహిళలకు చాలా కీలకమని, పాఠశాలల సందర్శనలో బాలికలు అధికంగా కనపడ్తుండటం చాలా సంతోషంగా ఉందని, నవ సమాజ నిర్మాణం కోసం ఆ బాలికలే బాటలు వేస్తారని కలెక్టర్ తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత అని అన్నారు. నేటి సమాజంలో కత్తి కంటే కలం (పెన్ను) గొప్పదని, ప్రతి ఒక్కరికి చదువు యొక్క ప్రాముఖ్యత తెలిసిందని అన్నారు. మన భవిష్యత్తు తరాలు మరింత సురక్షితంగా, మంచి వాతావరణంలో జీవనం గడపాలని, మనం పడిన ఇబ్బందులు వారు పడవద్దని ఆశిస్తూ మనమంతా పనిచేయాలని అన్నారు. ప్రజలకు ఉన్న ఇబ్బందులను తొలగించేందుకు అధికార జిల్లా యంత్రాంగం 24 గంటలపాటు అందుబాటులో ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి. జ్యోతి, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, ఎస్సీ సాధన కమిటీ అధ్యక్షురాలు కే. శ్రీలక్ష్మి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దుంపటి నగేష్, బీసీ సంఘం అడ్వకేట్ మేకల సుగుణారావు, కల్లుగీత సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి అంజయ్య, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు పిండిప్రోలు రామ్మూర్తి, చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటప్పయ్య, ప్రొఫెసర్ డా. బి.వి. రాఘవులు, రజక సంఘం జక్కుల వెంకట రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేంకటేశ్వర్లు, తుపాకుల వెంకన్న, యడవల్లి భాస్కర్, బిసి సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పోల్గొన్నారు.

# బాధితులకు సత్వరమే న్యాయం అందించండి

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :** పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు చట్టాలకు లోబడి సత్వరమే న్యాయం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో నేర సమీక్షా సమావేశాన్ని గురువారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పెండింగ్ లో వున్న ప్రధాన కేసుల దర్యాప్తు వాటి పురోగతి, కేసుల్లోని నిందితుల అరెస్టులో ఆలస్యం అవ్వడంలో గల ప్రధాన కారణాలపై పోలీస్ కమిషనర్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులకు పలుసూచనలు, సలహాలను అందజేస్తూ కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్ధతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలని,అలాగే కేసు నమోదయిన వారం రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని, స్టేషన్ అధికారులు ప్రతి రోజు ఒక గంట పాటు పెండింగ్ కేసులను సమీక్షా జరపాలని, దర్యాప్తులో వున్న కేసుల్లో బాధితులకు వీల్కెనంత వరకు న్యాయం చేయాలని, ప్రజా వాణి, డీజీపి కార్యాలయం నుండి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి క్షేత్ర స్థాయిలో విచారణ చేయాలని,పోలీస్ అధికారుల పనితీరుపైనే వరంగల్ పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు అధారపడి వుంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం శాంతి భద్రతల అంశాలపై పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రౌడీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై నిరంతరం నిఘా వుండాలని, బాలికలు, మహిళల మిస్సింగ్, ఆపరహణ కేసుల్లో ఆలసత్వం వహించకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలని, గతంలో నమోద్కెన గంజాయి కేసుల్లో తప్పించుకొని తిరుగుతున్న నిందితులను పట్టుకోనేందుకుగాను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, కమిషనరేట్ పరిధిలో నిరంతరం కార్డన్ సెర్చ్ తనీఖీలు నిర్వహించాలని, అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సెఫ్టీ విభాగంతో కల్సి పనిచేయాలని,ముఖ్యంగా రొడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రధానంగా ప్రతి పోలీస్ స్టేషన్



పరిధిలో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లు తనీఖీలు చేపట్టాలని, అలాగే ట్రిపుల్ సి విభాగం నుండి వచ్చే ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకొవడం జరిగిందనే దానిపై ఎప్పటికప్పుడు అధికారులు ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.ఈ సమావేశంలో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్,రవీందర్, అదనపు డిసిపిలు, సంజీవ్,సురేష్‌కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు,ఎస్.ఐలు పాల్గోన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో విద్యార్థులు తమ హక్కుల కోసం పోరాడాలి.

**-పోరాటాల ద్వారానే మన హక్కులను సాధించుకోగలం**
**-డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రవణ్.**



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** తెలంగాణ వీరవనిత, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళా లోకానికి స్ఫూర్తి అయిన చిట్యాల ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా కేసముద్రం మండలంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆ సంఘ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో విసునూరు రామచంద్ర రెడ్డి, అయన గుండాలు చేస్తున్న ఆగడాలకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ సాగించిన మహోత్తరమైన పోరాటాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొనీ వారి హక్కుల కోసం పోరాడాలని, భూమికోసం, భుక్తి కోసం, విముక్తికోసం సాగిస్తున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చిట్యాల ఐలమ్మది కీలక పాత్ర అని అలాంటి చాకలి ఐలమ్మ పోరాట చరిత్రను, వారి త్యాగంతో పాటు, దేశ స్వాతంత్ర ఉద్యమంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో, ప్రత్యేక తెలంగాణ తొలి, మలి దశలలో పోరాటం చేసి వారి ప్రాణాలను అర్పించిన ఎందరో మహనీయుల చరిత్రను తెలుసుకొని వారి ఆశయ సాధనకు కృషి చేయాలనీ వారన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ కాకతీయ యూనివర్సిటీ జేఏసీ నాయకులు మంద విక్రమ్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ ఒక కులం కోసమో,మతం కోసమో పోరాడలేదని గడీల పాలనకు బలవుతున్న ప్రజలను విముక్తి చేయాలనీ,వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా పోరాడుతు ప్రజలందరి కోసం ఎన్నో పోంాటాలు చేసారు వారు గుర్తు చేశారు.అలాగే ఈ కార్యక్రమంలో టీచర్లు విద్యార్థులు పాల్గొని మాట్లాడారు.

## ప్రభుత్వ కళాశాలలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) జన్మదినాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా కళాశాల పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు పోల్ రాజు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యంగా పాల్గొన్న మొదటి మహిళగా,దేశముకులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన వ్యక్తిగా తెలియజేయడం జరిగింది. అదేవిదంగా ఉద్యమ స్ఫూర్తి ని మిగతా వాళ్ళందరికీ అందించిన ధైర్యశాలిగా గుర్తించడం జరిగింది. ఇలాంటి ఉద్యమాల పోరాటాల గడ్డగా తెలంగాణ గుర్తించబడిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సూపరింటెండెంట్ డా.నర్సింహా స్వామికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన

**-అంబేద్కర్ సంఘం నాయకులు....**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :** నూతనంగా నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన డా.నర్సింహా స్వామిని తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు సూపరింటెండెంట్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను నరసయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్, నర్సంపేట నియోజకవర్గ నాయకులు జన్ను రవి,చెన్నారావుపేట మండల నాయకులు తీగల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

## కుటుంబ సమేతంగా ఘణగాపూర్ దత్తాత్రేయ దేవాలయానికి చేరుకున్న బూడిద బిక్షమయ్య



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు బూడిద భిక్షమయ్య గౌడ్ కుటుంబ సమేతంగా ఘణగాపూర్ లోని దత్తాత్రేయ దేవాలయాన్ని దర్శించుకున్నరు.

## చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు..





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ గా 129వ, జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో ఘనంగా వేడుకలు జరిగాయి. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ కలిసి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరలు, రజాకార్లు, జమీందార్లను ఎదిరించిన చాకలి ఐలమ్మ స్ఫూర్తి ప్రజలను పోరాట బాటలో కొనసాగించాలన్న" అని అన్నారు. వేముల వీరేశం మాట్లాడుతూ, "నిజాం పాలనలో రజాకార్లు, దొరలు పేద ప్రజలను తీవ్రంగా వేధించగా, చాకలి ఐలమ్మ సాయుధ పోరాటాన్ని నడిపి వీరనారి అనిపించుకుంది" అని గుర్తుచేశారు.డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం, ఆమె మనవరాలు శ్వేతను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించడం జరిగినందున, ఆమె స్ఫూర్తితో ప్రజా పాలన కొనసాగిస్తామని" అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి కాల్వ గ్రామంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడుర్ మండలం లక్ష్మీదేవికాల్వ గ్రామంలో గురువారం రోజు చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆ నాడు ఎట్టి చాకిరీ విముక్తి కొరకు భూస్వాములగుండెల్లో రైలు పరిగెత్తించిన వీర నారి చాకలి ఐలమ్మను గ్రామస్తులు స్మరించుకొని ఆమె విరోచిత తత్వాన్ని గుర్తు చెసుకుంటూ గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజక సంఘ జిల్లా ఉపాధ్యక్షులు పొన్నాల వెంకన్న (కొండయ్య ) పెద్దలు మాజీ పీఏసీ చైర్మన్ పొన్నాలవెంకటేశ్వర్లు, దామర్ల పిచ్చయ్య , మాజీ ఉపసర్పంచి కొలుగూరి రాములు, మాజీ వార్డు నెంబర్ బొమ్మని వీరయ్య , మాధవ వెంకన్న , పత్రిక విలేకరులు పొన్నాల భాస్కర్ , చింత పరిషరాములు , బండి వెంకటేశం , బండి నారాయణ , పాక మల్లయ్య , తదితర గ్రామ పెద్దలు చిన్నలు పాల్గొని ఆమె పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ నినాదాలు చేయడం జరిగింది. హీరోచిత వనిత చాకలి ఐలమ్మకు జోహార్లు జోహార్లు .

## అరుణ, వెంకటేశ్వర్లకి వీడ్కోలు సభ



**తరంగాలు/నడికూడ** నడికూడా మండలంలోని ఎంపియూపిఎస్ చౌటుపర్తి పాఠశాలలో చౌటుపర్తి ప్రధాన ఉపాధ్యాయులు రాజేంద్ర బాబు అధ్యక్షతన అరుణ, వెంకటేశ్వర్లుకి పదవి విరమణ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం చౌటుప్పర్తి నుంచి బదిలీపై వెళ్లిన పిఆర్టియూటిఎస్ జిల్లా కార్యదర్శి ఫలిత శ్రీహరి,ఝాన్సీ,రగోతం లను మరియు కోటేశ్వరరావుని భద్రయ్య మరియు రాజేందర్ లకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిఆర్టియూటిఎస్ జిల్లా అధ్యక్షుడు మందల తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పలీత శ్రీహరి, నడికుడ మండల విద్యాధికారి కె.హనుమంతరావు, పరకాల మండల విద్యాధికారి రమ, జగదీశ్వర్, రామన్న, సదానందం అంగన్వాడి టీచర్లు హాజరై పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులను మరియు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

# ప్లాస్టిక్ కవర్స్ కనిపిస్తే కఠిన చర్యలు తప్పవు ఎమ్మెల్యే

**– బి ఎల్ ఆర్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గత కొద్ది రోజుల క్రితం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి – బి ఎల్ ఆర్నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రకటించిన ప్లాస్టిక్ కవర్స్ నియంత్రణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్లాస్టిక్ కవర్స్ మ్యానిఫ్యాక్చరింగ్ కంపనీ యాజమాన్యం మరియు ప్లాస్టిక్ కవర్స్ హెూల్ సేల్ రిటైల్ స్లెల్లర్స్ తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కవర్స్ నియంత్రణ పూర్తిగా నియంత్రించాలి అంటే మీ పాత్ర చాలా కీలకం.. హానికలిగించే కవర్స్ వాడకం తగ్గలి అంటే వాటి అమ్మకం తగ్గించాలి అలాగే వాటి స్థానంలో పర్యావరణానికి హాని కలగకుండా భూమిలో సులువుగా కరిగిపోయే కంపోస్టబుల్ కవర్లు తయారీని, అమకాలు చేయడం వలన పూర్తిగా హానికలిగించే ప్లాస్టిక్ కవర్స్ కి చెక్ పెట్టగలం అని సూచించారు. అలాగే అక్టోబర్ 02 గాంధీ జయంతి నుంచి మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్లాస్టిక్ కవర్ల అమ్మకాలు ఎక్కడ జరిగినా వరిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.అక్టోబర్ 02 వ తేది నుంచి మిర్యాలగూడ నియోజకవర్గంలో కేవలం కంపోస్టబుల్ కవర్స్ మాత్రమే కనిపించాలి . హాని కలిగించే ప్లాస్టిక్ కవర్స్ ఏ వ్యాపారి అమ్మినా కొన్నా వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కార్మికుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి

**-నగర నలు వీధుల శుభ్రతకు మూల కారణం మీరు...మీ క్షేమమే మా లక్ష్యం.**

**-మేయర్ గుండు సుధారాణి,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి....**








**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** నిత్యం మహానగర పరిశుభ్రం కోసం అహర్నిశలు శ్రమించే కార్మికుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి ఉటుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , మేయర్ గుండు సుధారాణి అన్నారు. గురువారం వరంగల్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని ఇండోర్ స్టేడియంలో స్వచ్ఛతాహి ఈ సేవ 2024 లో భాగంగా బల్దీయ ఆధ్వర్యంలో ప్రతిమ కాన్సర్ ఇన్స్టిట్యూట్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ అశ్విని తనాజీ వాకాడే ముఖ్య రైతులుగా హాజరై ప్రారంభించారు.కార్మికులకు మెడికల్ కిట్,లు మెడికల్ కార్డులను పంపిణి చేశారు.కార్మికులతో పాటు ఎమ్మెల్యే పరీక్షలు చేయించుకున్నారు.కార్మికులందరికి వైద్య పరీక్షలు నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే నాయిని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైద్యులు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరవనిత తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు గురువారం రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ విగ్రహ కమిటీ అధ్యక్షులు మైసోళ్ళ లక్ష్మీ నర్సు,వలిగొండ పట్టణ రజక సంఘం అధ్యక్షులు మైసోళ్ళ నరసింహ,కలుకూరి అంజయ్య,మైసోళ్ళ యాదగిరి,శంకర్, రమేష్,మచ్చగిరి, వెంకటేష్,ప్రవీణ్, తిరుపతయ్య, సత్తయ్య,మైసోళ్ళ శ్రీకాంత్,ప్రశాంత్, నరేష్,మధు,కిషన్, చింటూ,సాయి రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాపై వచ్చిన తప్పుడు ఆరోపణలతో నేను నా కుటుంబం మానసిక క్షోభకు గురవుతున్నాం



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** ఉద్దేశపూర్వకంగా నాపై సామాజిక మాధ్యమాల్లో,కొన్ని పత్రికలలో తప్పుడు ఆరోపణలు చేస్తూ,నేను నా కుటుంబం మానసిక క్షోభకు గురిచేసేలా కొందరు వ్యక్తులు దౌర్జన్యానికి పాల్పడు తున్నారని,ఆ మాధ్యమాల్లో వచ్చినటువంటి వార్తలు నిరాధారణమైనవని పెద్దమోరి తండా గ్రామ మాజీ సర్పంచ్ గుగులోత్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశారు.గత కొన్ని రోజులుగా తనపై ఫ్లెక్సీ ల రూపంలో,అలాగే సామాజిక మాధ్యమాలు,కొన్ని పేపర్లలో అసత్య ఆరోపణలు గిరిజన మాజీ సర్పంచ్ అయిన నన్ను కావాలనే ఉద్దేశంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని,గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన నాటినుండి విధులు సక్రమంగా నిర్వర్తించానని అన్నారు.గత తెలంగాణ ప్రభుత్వం దళిత బంధు పథకంలో కూడా నేను ఎవరి వద్ద ఒక రూపాయి ఆశించకుండా మానవతా దృక్పథంతో నేను ప్రభుత్వ కార్యక్రమాల చుట్టూ తిరిగి నలుగురు వ్యక్తులకు సూచించగా ఇద్దరినీ ప్రభుత్వం అట్టి పథకానికి అర్హులుగా ప్రకటించింది అన్నారు.అంతలోనే ఎన్నికలు వచ్చాయని కానీ కొంతమంది నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ నాపై లేనిపోని అసత్య ఆరోపణలు మా గ్రామంలో ఫ్లెక్సీలు కట్టి మరియు దినపత్రిక ప్రకటనలు ఇష్టానుసారంగా చేస్తూ నన్ను, నా కుటుంబాన్ని పలు రకాలుగా ప్రత్యక్షంగా పరోక్షంగా సామాజిక సమాచార మాధ్యమాల్లో నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నరాని, వ్యక్తిగతంగా నేను నా కుటుంబం తలెత్తుకోకుండా చేస్తూ కొందరు వ్యక్తులు నా రాజకీయ ఎదుగుదలను కావాలని ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటూ నా పరువు తీస్తున్నారని అన్నారు.వారి తప్పుడు ఆరోపణలు పరంగా నేను నా కుటుంబం మానసికంగా కృంగిపోతూ మనోవేదనకు గురవుతున్నామని ఈ సందర్భంగా గూగులోత్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశారు.

## సర్పంచులకు పెండింగ్లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలి...

**-ఎంపీడీవోలకు వినతి పత్రం అందజేసిన నియోజకవర్గ మాజీ సర్పంచ్లు.**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-** నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల ప్రజా పరిషత్ కార్యాలయాల వద్ద మాజీ సర్పంచ్లు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని ఆందోళన నిర్వహించారు.అనంతరం ఎంపీడీవో లకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ల ఫోరం,సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతనే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో ఐదు సంవత్సరాలుగా సేవ చేసి అభివృద్ధి చేసి ఆర్థికంగా చిదిగిపోయిన మమ్మల్ని వేధింపులకు గురి చేయకుండా తక్షణమే ఈ ప్రభుత్వం పెండింగ్ బిల్లులను విడుదల చేయాలన్నారు.లేనిచో భవిష్యత్తులో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకోవడంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలను కూడా అడ్డుకుంటామని హెచ్చరించారు.నేడు (27 వ తేదీ) జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి కలెక్టర్ కు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

-వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఐఎఫ్టియు పోస్టర్ ఆవిష్కరించిన నాయకులు



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారత కార్మిక సంఘాల సమాఖ్య( ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద ఈ నెల 30వ తేదీ జరుగు ధర్నాను జయప్రదం చేయాలని ఐ ఎఫ్ టి యు న్యూ డెమోక్రసీ నాయకులు కోరారు.ఈ సందర్భంగా వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఐ ఎఫ్ టి యు న్యూ డెమోక్రసీ నాయకులు పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం ఇందిరాపార్క్ వద్ద ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు జి అనురాధ,వి కృష్ణ ల అధ్యక్షత న జరుగుతుందని,వక్తలుగా ప్రొఫెసర్ హరగోపాల్ ,ఐ ఎఫ్ టి యు జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బూర్గుల ప్రదీప్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్,ఆర్ జనార్ధన్, ఎండి రాసోద్దిన్ లు మాట్లాడతారని వారు తెలిపారు.కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా కార్మిక రైతు ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదని,స్వదేశీ జాతీయత దేశభక్తి పేరుతో ప్రభుత్వ సంస్థలను ఆస్తులను సహజ వనరులను , ఖనిజ సంపదను బడా కార్పొరేట్ సంస్థలకు అమ్మి వారి ఆస్తులు పెంచిందని నాయకులు ఆరోపించారు.బొగ్గు గనుల ప్రైవేటీకరణ ఉండదని చెప్పిన బిజెపి ప్రభుత్వం నేడు వాటిని ప్రైవేటు వర్గాలకు అప్పగిస్తున్నదని వారు అన్నారు.44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికుల హక్కులను కాల రాసిందని వారు మండిపడ్డారు .అలాగే ఇటీవల తీసుకువచ్చిన పౌరుల స్వేచ్ఛను ప్రశ్నించే గొంతులను సంస్థలు ఉద్యమాలను అణచివేసే మూడు క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు .కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ స్కీం వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని మోటార్ హమాలి తదితర రంగాలకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని, బీడీ కార్మికులకు కనీస వేతనం ఫైనల్ చేయాలని చేయూత పథకం కింద ఇచ్చిన హామీని నెలకు 4000 రూపాయలు పెన్షన్ అమలు చేయాలని మునిసిపల్ గ్రామపంచాయతీ విద్యుత్తు సింగరేణి మిషన్ భగీరథ విద్య,వైద్య తదితర రంగాలు ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేయు అన్ని రకాల కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్, న్యూ డెమోక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు, ఐ ఎఫ్ టి యు నాయకులు ఇనుముల కృష్ణ, ఎండి అక్బర్, పుప్పాల రాజేందర్, హరిబాబు,భాష పాక అశోక్, రంజిత్, రాజేందర్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు...

-ఇంతే జార్ గంజ్ సిఐ శివ కుమార్





**తరంగాలు /వరంగల్ క్రైమ్ :** వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ఇంతె జార్ గంజ్ పోలీసుల ఆధ్వర్యంలో తిలక్ నగర్ లో పోలీస్ కళాబృందం వారిచే సైబర్ నేరాలు,ఈవ్టీజింగ్, బాల్యవివాహాలు, మూఢనమ్మకాలు, మత్తు పదార్థాల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల బారిన పడి నాశనం చేసుకోవద్దన్నారు.యువత ఎక్కువగా రాష్ డ్రైవింగ్ చేయొద్దని, ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలన్నారు. ప్రజలు అందరూ సైబర్ ఫ్రాడర్స్ వాళ్లు చేసే ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండి,సైబర్ క్రైమ్ కి గురికాకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. మహిళలు,యువతుల ఈవిటీజింగ్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలు తమరికి ఏదైనా అత్యవసరం ఉన్న, ఏ సమస్య వచ్చిన డయల్ 100 కాల్ చేసి పోలీసువారికి తెలియజేయాలని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలకు 10 వేల ఆర్థిక సహాయం





**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలం కాటేపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి పుత్రుడు కంది హర్షవర్ధన్ రెడ్డి నోముల భార్గవి పుట్టినరోజు వేడుకలు ప్రభుత్వ పాఠశాలలో జరుపుకొని ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి మెమొంటోస్ అందజేయడం జరిగింది. పాఠశాల అభివృద్ధి కోసం 10 వేల రూపాయలను కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ చంద్రకళ రెడ్డి ప్రధానోపాధ్యాయురాలు పటేల్ మంజులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పైనీ శంకర్ వాలంటరీ టీచర్స్ కే లావణ్య జి ప్రియాంక ను శాలువాతో సన్మానించారు. చేయూత ఫౌండేషన్ చైర్మన్, అభినవ కవి రచయిత గాయకుడు పారిశ్రామికవేత్త యాదాద్రి భువనగిరి జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు వాకిటి రామ్ రెడ్డి వారి మాటలతో పాటలతో పిల్లలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో శశిధర్ రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్స్ కంది శ్వేత అనిల్ కుమార్ రెడ్డి ఏనుగు నాగిరెడ్డి బాల్ రెడ్డి మేకల జయపాల్ రెడ్డి వెంకట్ రెడ్డి పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ వడ్లకొండ సాయి కిరణ్ గౌడ్ మల్లెల శ్రీకాంత్ పడకంటి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూ లయోల హైస్కూల్లో ఘనంగా చిట్యాల ఐలమ్మ 129వ జయంతి



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** హనుమకొండ కుమార్ పెల్లిలోని న్యూ లయోల హైస్కూల్లో చిట్యాల ఐలమ్మ గారి 129వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ కలిసి చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది, అనంతరం విద్యార్థులను ఉద్దేశించి కరస్పాండెంట్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ చూపెట్టినటువంటి వీరనారి చిట్యాల ఐలమ్మ గారిని ఆనాటి విసునూరు దొరకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన మహిళా శక్తి చిట్యాలమ్మని విద్యార్థులకు ఆమె జీవిత కథను వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఛలో హైదరాబాద్ ను విజయవంతం చేయండి.

-బొచ్చు. కళ్యాణ్ ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు




**తరంగాలు/పరకాల** గురువారం రోజున పరకాల పట్టణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు మట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్.ఎఫ్.ఐ నిర్వహిస్తున్న ఛలో హైదరాబాద్ విద్యార్ది మహాగర్జన సభను జయప్రదం చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న 8 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని సక్రమంగా ప్రతినెల డైట్ బిల్లలు చెల్లించాలని ప్రభుత్వ పాఠశాలల మూసివేత ఆపాలి అలాగే శిథిలావస్థకు చేరిన పాఠశాలలను మరమ్మత్తులు చేయాలని అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను నాన్ టీచింగ్ పోస్టను వెంటనే భర్తీ చేయాలని పలు డిమాండ్లతో రేపు జరిగే ఛలో హైదరాబాద్ విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, జిల్లా కమిటీ సభ్యుడు హేమంత్, పట్టణ కార్యదర్శి సాయి తేజ, ప్రభుత్వ కాలేజీ ప్రెసిడెంట్ యశ్వంత్ హరితేజ, అన్వేష్, అఖిల్, రాకేష్, రోషర్ పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు

-8, 9 వార్డుల్లో ఇంటింటి ప్రచారం




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం 8వ వార్డు, 9వ వార్డులో ఇంటింటికీ వెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సాతినేని శ్రీనివాస్ నేతృత్వంలో బీజేపీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.కార్యక్రమంలో ప్రధానంగా బంటు సైదులు, పురుషోత్తం రెడ్డి, సీతారాం రెడ్డి, పట్టా దక్షులు హనుమంత్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి దాశరాజు శివ, పెద్ద పోయిన వెంకటరమణ, యువర్ మోర్చా పట్టణ అధ్యక్షుడు శంకర్, కంచు కొమ్ముల వేణు, అయిల శ్రీనివాసు గౌడ్, సాయి సుంకరి, రామకృష్ణ, రమేష్ గౌడ్ అక్కి, రమేష్ గౌడ్ చిత్రియాల, నాగరాజు గౌడ్, విజయ్, యాదగిరి, కిరణ్, అజయ్ చిత్రియల, తదితరులు పాల్గొన్నారు.సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడలో బలపడే దిశగా అడుగులు వేస్తుందని, ప్రతీ ఒక్క సభ్యుడు పార్టీకి మద్దతుగా నిలవాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు స్థానిక ప్రజలకు బీజేపీ పాలసీలను వివరించారు. సభ్యత్వ నమోదు ద్వారా పార్టీని మరింత విస్తరించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు.సభ్యత్వ నమోదు ప్రాధాన్యతను జనాలకు చేరువ చేసే లక్ష్యంతో, కార్యకర్తలు ఇంటింటికీ చేరుకుని ప్రజలతో నేరుగా మాట్లాడారు. వార్డుల వారీగా నిర్వహించిన ఈ కార్యక్రమం పార్టీకి పటిష్టమైన మద్దతుని అందించనుందని నాయకులు విశ్వసిస్తున్నారు.

## జిల్లా స్థాయి క్రీడోత్సవాలకు బిట్స్ విద్యార్థుల ఎంపిక



**తరంగాలు/పరకాల** పరకాల పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ ఐ మండల స్థాయి క్రీడోత్సవాలలో బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ విద్యార్థులు అండర్ 14 మరియు అండర్ 17 విభాగంలో కబడ్డీ, ఖో ఖో క్రీడలలో 11 మంది విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ పిండి యుగేందర్ తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులకు పాఠశాల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ రెడ్డి అభినందనలు తెలియజేస్తూ, క్రీడల ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణతో కూడినటువంటి జీవనం, మానసిక శారీరక ఉద్దీపనలను అందిస్తాయని, ఆటలు విద్యాపరమైన అనుకరణ లేదా మానసిక పాత్రను నిర్వహించడానికి తోడ్పడతాయని తెలియజేశారు.

## బిసి సంఘం ఆధ్వర్యంలోచాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో బీసీ సంఘం విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఘన నివాళు లర్పించారు. వీరనారి చాకలి ఐలమ్మను స్మరించుకోవడానికి మిర్యాలగూడ రజక సంఘం సభ్యులు, బీసీ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.చాకలి ఐలమ్మ వీరోచిత పోరాటం కార్యక్రమంలో మారం శ్రీనివాస్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ తెలంగాణ గడ్డ మీద రజక కులంలో జన్మించి అన్యాయంపై తిరగబడిన వీరనారి. నైజాం శాసనానికి ఎదురు నిలిచి, భూస్వాముల అక్రమాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటానికి పురుడు పోసిన ధైర్యవంతురాలు. భూమి కోసం, జీవన హక్కుల కోసం చేసిన పోరాటం నేటికీ ఆదర్శప్రాయమైనది," అన్నారు. స్వేచ్ఛ కోసం సాయుధ పోరాటంస్వతంత్ర పోరాట సమయంలో చాకలి ఐలమ్మ అన్యాయాలను ఎదుర్కొని, సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన ప్రత్యేకతలను మారం శ్రీనివాస్ స్పష్టంచేశారు. "చాకలి ఐలమ్మ నైజాం ప్రభుత్వం అమలు చేసిన దోపిడీ పాలనను ఎదిరించడమే కాకుండా, దొరల అధికారాన్ని కూలగొట్టే సాహసానికి మొగ్గుచూపిన స్ఫూర్తిదాయకమైన మహిళ. ఆమె ధైర్యం, పట్టుదల నేటి తరానికి మార్గదర్శకం అని వివరించారు. వీరనారి ఐలమ్మకు ఘన నివాళులు కార్యక్రమంలో పూసపాటి రమేష్, గంగపుత్ర సైదులు, డాక్టర్ రాజు, జయరాజ్, సత్యం, వస్కుల మట్టయ్య, ఎల్లయ్య, పూసపాటి పరమేష్ సురేష్, ఈశ్వర చారి వంటి బీసీ జేఏసీ నాయకులు, వివిధ కుల సంఘాల ప్రముఖులు పాల్గొన్నారు. వీరంతా ఐలమ్మకు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ, ఆమె ధైర్యం, పట్టుదల మరువలేనివి అని నాయకులు పేర్కొన్నారు. ఈ జయంతి వేడుకలు నేటి మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వానికి భారమా?

**-యు ఎస్ ఎఫ్ ఐ హనుమకొండ జిల్లా కమిటీ**




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

గత నాలుగు సంవత్సరాలుగా జిల్లావ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 1600 వందల కోట్లు స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కోరుతూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ అనంతరం కలెక్టరేట్ ముందు గంటన్నర ధర్నా అనంతరం ఆర్డిఓ కు కూడిన వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి,జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వము నిర్లక్ష్యం వల్ల నాలుగు సంవత్సరాలుగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో అనేకమంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎన్నికల ముందు గొప్పగా మాట్లాడిన ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు విద్యార్థులకు పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ సమస్యపై స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు అనేక పథకాలకు ఖర్చు చేస్తున్నప్పటికీ విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ భారంగా భావించడం సిగ్గుచేటు అన్నారు.ప్రభుత్వం కేవలం ప్రచార ఆర్భాటాలకు రాజకీయ సవాళ్లకు మాత్రమే అంకితం అవుతుందని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వ్యవహరించడంలో విఫలమైందని మండిపడ్డారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తారు. ప్రజాపాలనని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం విద్యార్థుల పక్షాన ఎందుకు ఆలోచించడం లేదని మండిపడ్డారు ప్రభుత్వం స్పందించి విడుదల చేయకపోతే ప్రజాభవన్ ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు

## ఘనంగా చిట్యాల ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు.

**-వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.**



**తరంగాలు/భద్రాద్రి/ప్రతినిధి/**

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఐడిఓసిలో వెనకబడిన తరగతుల శాఖ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి శుభాకాంక్షలు తెలియజేసినారు .ఐలమ్మ పోరాటాలు భూమికోసం నాడు దొరల గాడిలలో గడ్డి మొలవాలనే ఐలమ్మ స్ఫూర్తి తో ఉండాలని కోరినారు , ఈ కార్యక్రమంలో అధికారులు కలెక్టరేట్ పరిపాలనా అధికారిణి విద్యచందన,బీసీ అభివృద్ధి అధికారిణి ఇ.ఇందిరా, రమాదేవి, సత్యనారాయణ,సంజీవరావు,రమేష్,ముసలయ్య,అంజయ్య,రాంబాబు,లీలావతి,తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలలో చెన్నారావుపేటరజకులు..

**-తెలంగాణ రాష్ట్ర సాయుధ పోరాటం చేసిన సాకలి ఐలమ్మ..**



**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :**

భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో రజాకార్లను తరిమి కొట్టిన వీరనారి చాకలి ఐలమ్మ129 జయంతిని పురస్కరించుకొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో చెన్నారావుపేట రజక కుల పెద్ద చాపర్తి రాజు ఆధ్వర్యంలో జరిగింది దీనిని ఉద్దేశించి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని రజక కులస్తులు చాకలి ఐలమ్మ వారసులుగా ఆమె యొక్క పోరాటపటిమను అందిపుచ్చుకోవాలని రజకులు ఆర్థికంగా రాజకీయంగా ఎదిగినప్పుడే వారి యొక్క హక్కులు సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో NHRC జిల్లా ప్రధాన కార్యదర్శి సంగం రమేష్, మర్రి మధుకర్, విశ్వబ్రాహ్మణ సంఘం కార్యదర్శి మడుప రాజు, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ఎడ్ల కుమార్, ఎడ్ల మల్లయ్య వివిధ సంఘల నాయకులు సిద్ధ సాయి ,వంశీ ప్రసాద్, పి నవీన్ , నాగేంద్రబాబు,తదితరులు పాల్గొన్నారు.,

# శాస్త్రీయ దృక్పథంతో కూడిన ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

**-కేయూ ప్రొఫెసర్స్ డాక్టర్ వై. వెంకయ్య,డాక్టర్ ఈసం నారాయణ**
**-కేయూ లో పి.డి.ఎస్.యు.భారీ విద్యార్థి ప్రదర్శన,50 వసంతాల స్వర్ణోత్సవ సభ**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

దేశ అభివృద్ధికి ప్రధాన ఆటకంగా మారిన కుల,మత, లింగ,ఆర్థిక అసమానతలను కూకటివేళ్లతో పకలించి వేసి దోపిడి, పీడన, అణిచివేత లేని సమానత్వ సమాజ స్థాపనకు నేటి విద్యార్థులంతా శాస్త్రీయ దృక్పథంతో కూడిన ప్రశ్నించే తత్వాన్ని, ప్రజాస్వామిక లక్షణాలను అలవర్చుకోవాలని కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ వై. వెంకయ్య, డాక్టర్ ఈసం నారాయణ లు విద్యార్థులకు పిలుపునిచ్చారు.గురువారం కాకతీయ యూనివర్సిటీలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో "పి.డి.ఎస్.యు. 50 వసంతాల స్వర్ణోత్సవ సభ" కామర్స్ సెమినార్ హాల్ లో జిల్లా అధ్యక్షులు అలవాల నరేష్ అధ్యక్షతన జరిగింది. దీనికంటే ముందు కేయూ మొదటి గేటు నుండి రెండవ గేటు వరకు భారీ విద్యార్థి ప్రదర్శన నిర్వహించటం జరిగింది.ఈ 50 వసంతాల స్వర్ణోత్సవ సభలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన కేయూ ప్రొఫెసర్స్ డాక్టర్ వై. వెంకయ్య, డాక్టర్ ఈసం నారాయణ లు మాట్లాడారు.నేటి విద్యార్థి యువతలో ప్రగతిశీల భావాలు లోపించటం వలన విదేశీ పాశ్చాత్య సంస్కృతికి గురవుతూ, డ్రగ్స్, మాదకద్రవ్యాలు, ధూమపానం, మద్యపానం లాంటి దురాలవాట్లకు గురై విలువైన నిండు జీవితాలను నాశనం చేసుకుంటూ కన్న తల్లిదండ్రులకు, సమాజానికి తీరని శోకాన్ని మిగిల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో గత 78 సంవత్సరాలుగా విద్యారంగంలో తీసుకు వస్తున్న సంస్కరణలేవి కూడా దళిత,గిరిజన అట్టడుగు వర్గ పేదలకు ఉచిత, నాణ్యమైన,కామన్ విద్యా విధానాన్ని అందించలేక పోయాయని తెలిపారు.శాస్త్రీయ దృక్పథంతో కూడిన



ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి. కేయూ ప్రొఫెసర్ డాక్టర్ ఈసం నారాయణ మాట్లాడుతూ దేశంలో విద్య ,ఉద్యోగ ,ఉపాధి అవకాశాల కల్పనలో ప్రభుత్వాల చిత్తశుద్ధి కొరవడటం వలన దేశంలో పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు, వలసలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.
పి.డి.ఎస్.యు. శాస్త్రీయ వైఖరితో గత 50 ఏళ్లుగా విద్యారంగ సమస్యలు మొదలుకొని సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు ఎన్నో నిర్వహించిందని, విద్యార్థుల్లో, సమాజంలో ప్రగతిశీల భాజాలాన్ని నింపి, భారత విద్యార్థి ఉద్యమాలకు మార్గదర్శిగా నిలిచిందని గుర్తు చేశారు.దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన విద్యార్థుల వెతలు, తలరాతలు మాత్రం మారటం లేదని, విద్య రంగంలో కొఠారి కమిషన్ సూచనలు ప్రభుత్వాలు అమలు చేయాలని కోరారు. సభ ప్రారంభానికి ముందు పి.డి.ఎస్.యు. విప్లవ విద్యార్థి వీరులైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీ పాద శ్రీహరి ,బొమ్మ సాంబయ్య,కోలా శంకర్, దుస్సచేరాలు, రంగవల్లి, మధుసూదన్ రాజ్, వరహాలు, రమణయ్య, చాంద్ పాషా ,మారోజు వీరన్న లాంటి విద్యార్థి అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించే ఘనంగా నివాళులు

అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర సహాయ కార్యదర్శి కంపాటి పృధ్వి, పి.డి.ఎస్.యు. పూర్వ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రవి, రాష్ట్ర నాయకులు ముల్క రవి, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి నరసింహారావు, జిల్లా నాయకులు వినయ్, వంశీ, హర్షరవి, రాజు, అజాహర్, కేయూ నాయకులు అశోక్, నరేష్ ,పృధ్వీరాజ్, అనూష ,సంగీత ,స్వాతి తదితరులు పాల్గొని ప్రసంగించారు. కొరవడటం వలన దేశంలో పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు,వలసలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.పి.డి.ఎస్.యు. శాస్త్రీయ వైఖరితో గత 50 ఏళ్లుగా విద్యారంగ సమస్యలు మొదలుకొని సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు ఎన్నో నిర్వహించిందని, విద్యార్థుల్లో, సమాజంలో ప్రగతిశీల భాజాలాన్ని నింపి, భారత విద్యార్థి ఉద్యమాలకు మార్గదర్శిగా నిలిచిందని గుర్తు చేశారు.దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన విద్యార్థుల వెతలు, తలరాతలు మాత్రం మారటం లేదని, విద్య రంగంలో కొఠారి కమిషన్ సూచనలు ప్రభుత్వాలు అమలు చేయాలని కోరారు. సభ ప్రారంభానికి ముందు పి.డి.ఎస్.యు. విప్లవ విద్యార్థి వీరులైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీ పాద శ్రీహరి ,బొమ్మ సాంబయ్య,కోలా శంకర్, దుస్సచేరాలు, రంగవల్లి, మధుసూదన్ రాజ్, వరహాలు, రమణయ్య, చాంద్ పాషా ,మారోజు వీరన్న లాంటి విద్యార్థి అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించే ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర సహాయ కార్యదర్శి కంపాటి పృధ్వి, పి.డి.ఎస్.యు. పూర్వ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రవి,రాష్ట్ర నాయకులు ముల్క రవి, పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి నరసింహారావు, జిల్లా నాయకులు వినయ్, వంశీ, హర్ష, రవి,రాజు, అజాహర్,కేయూ నాయకులు అశోక్, నరేష్, పృధ్వీరాజ్, అనూష, సంగీత, స్వాతి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# బతుకమ్మ చీరలు పంచిన మాజీ ముఖ్యమంత్రి

**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :-**

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు మహిళా కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం ' మాట్లాడుతూ ' గత బిఆర్ఎస్ కేసిఆర్ ప్రభుత్వం మహిళల పట్ల ఎంతో గౌరవంతో బతుకమ్మ దసరా ఉత్సవాల సందర్భంగా తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ కానుకగా చీరలు పంపిణీ చేసేవారు.అదేవిధంగా మహిళ గర్భిణీ ఆడపడుచులకు డెలివరీ సమయంలో వారికి పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని న్యూట్రిషన్ ఫుడ్ అందించడమే.. గాక డెలివరీ అయిన తర్వాత 12,000 రూపాయలు కానుకగా ఇచ్చేవారు.పేదింటి ఆడపడుచులకు పెళ్లికి కానుకగా కళ్యాణ లక్ష్మి పథకం కింద 1 లక్ష 1116 రూపాయలు అందించేవారు.ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం కింద 1లక్ష 1116 రూపాయలు మరియు తులం బంగారం అని మోసపూరిత మాటలు చెప్పి.18 సంవత్సరాలు నిండిన



ప్రతి ఆడబిడ్డకి నెలకు మహాలక్ష్మి పథకం కింద 2500 రూపాయలు ఇస్తామని మరో మాయమాట చెప్పి.ఇలాంటి మాయ మాటలు చెప్పడమే గాక మరియు తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ కానుకగా అందించాల్సిన బతుకమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం కూడా మరిచినారు.ఒక మహిళ కౌన్సిలర్ గా ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నేను నిలదీయడం జరిగింది..నాతోటి అక్క చెల్లెలకు మీరు చెప్పిన మోసపు మాటలకు త్వరలోనే చరమగీతం పలుకుతామని అన్నారు.ఇప్పటికి మీరు ఇచ్చిన 6గ్యారంటీలో ఎ ఒక్కటి అమలు కాలేదని అన్నారు..వృద్ధాప్య పెన్షన్ కింద 2 వేల రూపాయలను నుండి 4వేలు'ఇస్తామని ...వికలాంగులకు 4000 రూపాయల పెన్షన్ నుండి 6000 రూపాయలు ఇస్తామని..అని మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మీ మోసపు మాటలు అన్నిటిని మహిళా అక్క చెల్లెలు &తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు.. అని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు' మీరు ఇచ్చిన 6 గ్యారెంటీలు త్వరలో అమలు కాకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని తెలియజేశారు.

# ప్రజారోగ్య సంక్షేమంలో ఫార్మసిస్టుల పాత్ర కీలకం

**-జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, డాక్టర్ కోడూరి లలితాదేవి**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

ప్రజారోగ్య సంక్షేమంలో ఫార్మసిస్టుల పాత్ర కీలకమని హన్మకొండ జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ కోడూరి లలితా దేవి అన్నారు. ప్రపంచ ఫార్మసిస్టు దినోత్సవ వేడుకలు డి.యం.హెచ్.ఓ. కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ ప్రభుత్వ ఫార్మసిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సుదర్శన్ గౌడ్ అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిదిగా హాజరైన డాక్టర్ లలితా దేవి మాట్లాడుతూ ఫార్మసిస్టులు కరోనా సమయంలో అందించిన సేవలను కొనియాడారు. పెరిగిన వని భారాన్ని ఎదుర్కొనేందుకు పి. హెచ్.సి. లలో రెండు ఫార్మసిస్టుల పోస్టులను మంజూరి చేసేందుకు మా వంతు సహకారాన్ని అందిస్తామన్నారు. విశిష్ట అతిధి వరంగల్ జిల్లా డి.యం. హెచ్.ఓ. డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ ఫార్మసిస్టులు క్షేత్ర స్థాయిలో ఎదుర్కొంటున్న




సమస్యలను పరిష్కరిస్తానన్నారు. వైద్య రంగంలో ఫార్మసిస్టులు అత్యంత ప్రాముఖ్యతను కలిగి వుందన్నారు.రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ ఫార్మసిస్టు పోస్టు త్వరలోనే ఫార్మసి ఆఫీసర్ మారబోతుందని అన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కందకట్ల శరత్ బాబు మాట్లాడుతూ పి.ఆర్.సి.లో ఆమోదయోగ్యమైన స్కేల్ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఫార్మసి కౌన్సిల్ మాజీ ఉపాధ్యక్షులు, సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఇంచార్జి ఉప్పు భాస్కర్ రావు మాట్లాడుతూ ఫార్మసిస్టులు పని భారం అధికంగా వుంటుందని పి. హెచ్.సి.ల్లో అదనపు ఫార్మసిస్టు పోస్టు మంజూరి చేయాలన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్లలో రెగ్యులర్ ఫార్మసిస్టులను నియమించాలన్నారు. హన్మకొండ డ్రగ్ ఇన్స్పెక్టర్ జన్ను రవికిరణ్ మాట్లాడుతూ ఫార్మసిస్టులు ప్రిస్క్రిప్షన్ లేకుండా ఔషధాల విక్రయాలను జరపకూడదని అన్నారు. ఉత్తరాఖాండ్లో లైసెన్స్ లేకుండా నకిలి మందులు తయారీ ముఠా మూలాలను గుర్తించి వారం పాటు రెక్కీ నిర్వహించి 47లక్షల నకిలి మందులను స్వాదీనపరుచుకొని కేసులు నమోదు చేసి అరెస్టు చేసామన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు డా? రాపోలు సత్యనారాయణ, సతీష్, ప్రేమ్సాగర్, అవినాశ్, నాగమణి,కొండా వెంకటస్వామి, విజయ, జాన్సీ, శోభ, అజిత,సుశ్రుత, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 29న హైదరాబాదులో జరుగు

# రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

### -కెవిపిఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
ఆదివారం హైదరాబాదులో జరుగు కుల,మతాంతర వివాహితుల వేదిక రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ అన్నారు.కెవిపిఎస్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జిల్లా కార్యాలయం రామ్ నగర్ లో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంపత్ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్న మహిళలు సైతం రాకెట్లు, విమానాలు నడుపుతున్న ఆధునిక యుగములో నేటికీ సమాజంలో కులాలు, మతాలు అంతరాలు సృష్టించి ప్రజలను విభజించి అరాచకాలు సృష్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ తెలంగాణ రాష్ట్రంలో కులాంతర వివాహాలు చేసుకుంటే అనేక కుల దురంకార హత్యలు జరిగాయని గ్రామ బహిష్కరణలు, జరిమానాలు, వేధింపులు అనేకం జరుగుతున్నాయని,మతం పేరుతో కూడా ఇష్టపడి పెళ్లి చేసుకున్న జంటలను విడదీస్తూ వారికి ఆశ్రయం కల్పించకుండా దాడులు చేస్తున్నారని అలాంటి వారికి ప్రభుత్వం అండగా నిలవాలని కుల మతాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వం ఆదుకోవాలని కెవిపిఎస్ చేసిన పోరాటాల ఫలితంగా ప్రభుత్వం జీవో12ను విడుదల చేసి నేడు రెండు లక్షల 50 వేల రూపాయలు పరిహారం ప్రకటించి బడ్జెట్ లేదని సాకుతో వారికి సక్రమంగా అందించకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,రెండు లక్షల 50 వేలకు బదులుగా కుల మతాంతర వివాహాలు చేసుకున్న వారికి తక్షణమే 10 లక్షలు పరిహారం ఇవ్వాలని,వారికి అన్ని విధాలుగా రక్షణ కల్పించాలని, అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థలలో విద్యా,వైద్యంలో రాయితీలు కల్పించాలని,కుల మతాంతర వివాహాల వలన సమాజంలో ఉన్నటువంటి సామాజిక అసమానతలు అంతరించి సమానత్వం సాధించి సమ సమాజం స్థాపన సాధ్యమవుతుందని,ఎలాంటి కులమత విభేదాలు లేని ఒక ఆదర్శ సమాజం ఈ దేశంలో సృష్టించబడుతుంది.అలాంటి సమాజంలోని ప్రజలు ఆకలి, అశాంతి,రాగద్వేషాలు లేకుండా ప్రశాంత జీవనం గడుపుతారని, ప్రజల బాగు కోరుకునే ప్రభుత్వాలు కుల మతాంతర వివాహితులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు, ఈనెల 29న హైదరాబాదులో వారి సమస్యలపై సదస్సు నిర్వహించి ప్రభుత్వంతో చర్చించి, సమస్యల సాధన కోసం కెవిపిఎస్ ఆందోళన పోరాటాలు నిర్వహిస్తుందని, హనుమకొండ జిల్లా నుండి కుల మతాంతర వివాహితులను ఆ సదస్సుకు తరలిస్తున్నట్లు తెలిపారు.అలాంటి పోరాటాలకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు, మేధావులు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లాఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్,సహాయ కార్యదర్శులు గబ్బెట రాంకుమార్,గడ్డం అశోక్,జిల్లా నాయకులు,దామెర రాజు,వేల్పుల రవి,శీలం శ్రీను,రేణికుంట్ల చందర్, అంబాల రవీందర్, రామంచసారంగపాణి,దాసరి నరేష్,కుల మతాంతర సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఇస్లావత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి తరానికి చాకలి ఐలమ్మ సేవలు స్ఫూర్తిదాయకం

**-చాకలి ఐలమ్మ గౌరవంగా యూనివర్సిటీ పేరు నామకరణం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే**
**-గడీలలో గడ్డి మొలవాలనే చాకలి ఐలమ్మ నినాదాన్ని ప్రజా ప్రభుత్వం ఆదర్శంగా తీసుకుని సాగుతుంది..**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
తెలంగాణ వీరానారి,భూమి కోసం భుక్తికోసం,రజాకార్ల పై రైతాంగ సాయుధ పోరాటాలు చేసి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన దీరవనిత చాకలి ఐలమ్మ అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారికంగా నిర్వహిస్తున్న చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని హనుమకొండ న్యూ శాయంపేటలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య,ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి,జిల్లా కలెక్టర్లు సత్య శారదా, ప్రవీణ్య లతో కలిసి పూలమాల వేసి నివాళీలు అర్పించారు.నాటి రజాకార్ల పాలనలో అణగారిని వర్గాల ప్రజలకు,రైతులకు తన పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తి దాయకమని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చాకలి ఐలమ్మ ఉనికి పూచ్చుకొని ముందుకు వెళ్తుందన్నారు. గత ప్రభుత్వ పాలకులు చాకలి ఐలమ్మ ను చిన్నచూపు చుసిన దాఖలాలను గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత చాకలి ఐలమ్మ సేవలకు గౌరవంగా హైదరాబాద్ లోని కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి ఐలమ్మ పేరు నామకరణం చేశామని,చాకలి ఐలమ్మ మనుమరాలు శ్వేత కు తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ గా నియమించుకున్నామని తెలిపారు.నాడు దొరల గడిలలో గడ్డి మొలవాలనే చాకలి ఐలమ్మ స్ఫూర్తితో నేడు రేవంత్ రెడ్డి ఆక్రమిత భూములపై ఉన్న దొరల పెత్తనాన్ని హైడ్రా ద్వారా కూకటివేళ్లతో ప్రక్షాళన చేస్తున్నారని పేర్కొన్నారు.మహానగరంలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు.స్థాయికంగా ఏర్పాటు చేసిన రక్తాధాన శిబిరన్ని ప్రారంభించారు. దాతలకు ప్రశంస పత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,కార్పొరేటర్ మామిండ్ల రాజు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట

# వీరనారి ఐలమ్మ కు విప్లవ జోహార్లు

### -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చిట్యాల ఐలమ్మ 129వ, జయంతి సభ స్థానిక సిపిఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఐలమ్మ పటానికి నివాళులర్పించిమాట్లాడినారు.వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం ,వెట్టిచాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం లో నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ అండతో చిట్యాల ఐలమ్మ తన భూమిని కాపాడుకోవడం కోసం నిజాం రజాకార్ల కు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం పిలుపుమేరకు ఎర్ర జెండా చేతబట్టి పాలకుర్తి గ్రామంలో చుట్టుపక్కల ప్రజలను చైతన్యపరిచి నైజం అరాచకాలను, తిప్పుకొట్టడానికి ధైర్యంతో ముందుకెళ్లిన వీరనారి చిట్యాల ఐలమ్మ స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. , ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక , సామాజిక వర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఐలమ్మ స్ఫూర్తితో ప్రజలనేకం చేసి పోరాటం చేయడమే, వీరనారి ఐలమ్మకు ఘన నివాళి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, 6 గ్యారంటీలను అమలు చేయాలని, వృత్తిదారులకు సంక్షేమ పథకాల ద్వారా వ్యక్తిగత రుణాలు ప్రతి ఒక్కరికి 10 లక్షలు ఇవ్వాలని , అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,రిటైర్డ్ సంఘం జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర,జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్, మల్లు గౌతమ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి,రెమడాల పరుశురాం,వినోద్ నాయక్, సీనియర్ నాయకులు, పగిడోజు రామూర్తి, నాయకులు నాగేంద్ర ప్రసాద్, వెంకటేశ్వర్లు,కోటిరెడ్డి,కోడిరెక్క మల్లయ్య, పాదురి గోవర్ధన, నాగేశ్వర్రావు, చౌగాని వెంకన్న, నాగరాజు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ

# అధ్యక్షునిగా పూరి అనిల్



**వెల్దండ తరంగాలు**
వెల్దండ మండల దసరా శరన్నవరాత్రి ఉత్సవ్ కమిటీ అధ్యక్షుడిగా పూరి అనిల్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గురువారం వెల్దండ మండల కేంద్రంలోని బుధవార్ పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో మండల ఆర్యవైశ్య సంఘం సమావేశం నిర్వహించారు ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, సమక్షంలో నూతన ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు ప్రధాన కార్యదర్శి బికుమాండ్ల రాజు , కోశాధికారి పాలాది సంతోష్ లను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పేర్కొన్నారు అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు మండల సంఘం అధ్యక్షులు అంజనేయులు,, పూరి వజ్రాలింగం, మిరియాల రాజయ్య,, పూరి రమేష్, శివ ప్రసాద్,, జూలూరి కుమారస్వామి, ఉప్పు శ్రీనివాస్, జూలూరు కిరణ్, జూలూరి సైదులు, బికుమాండ్ల శ్రీనివాస్,, ఉప్పల సంతోష్ బాదం పాండు, పసుపుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు అంతకుముందు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు

# లింక్ రోడ్ల అభివృద్ధితో ప్రధాన రహదారులపై ట్రాఫిక్ రద్దీని తగ్గుతుంది

### -ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్ పల్లి – భౌరం పేట్ రహదారి లో 60 లక్షల రూపాయల ఎమ్మెల్యే సీడీపీ నిధులతో నూతనంగా నిర్మించిన లింక్ రోడ్డును ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ లింక్ రోడ్ల అభివృద్ధితో ప్రధాన రహదారులపై ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందన్నారు. అంతేకాక రోడ్ల అభివృద్ధి ద్వారా ఆయా ప్రాంతాల అభివృద్ధి జరుగుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే ని వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దుందిగల్ మున్సిపల్ వైస్ చైర్మన్ తుడుం పద్మా రావు, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, భరత్, సత్యనారాయణ, దుందిగల్ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, వివిధ శాఖల మున్సిపల్ అధికారులు, మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, నాయకులు సగ్గిడి శ్రీను, మైసిగారి శ్రీకాంత్, సగ్గిడి పద్మా రావు, బాలరాజు యాదవ్, శ్యామ్, గాయత్రి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మీనా రావు, సురేందర్ రెడ్డి, దశరథ్, దుర్గారావు, పరుశురాం, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాల చూపు భారత్ వైపు

### -బీజేవైఎం వనపర్తి జిల్లా మాజీ అధ్యక్షుడు తిరుమలేష్




**వనపర్తి తరంగాలు**
బీజేవైఎం వనపర్తి జిల్లా మాజీ అధ్యక్షుడు తిరుమలేష్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని 24వ వార్డులో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల చూపు భారత్ వైపు చూసేలా చేసిన ఘనత ప్రధాని మోడీదేనని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి జెండా ఎగిరేలా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించాడు.

# ట్విస్ట్‌తో ఓటీటీలోకి శ్రద్దాకపూర్ స్త్రీ 2.



బాలీవుడ్ యాక్టర్లు శ్రద్దా కపూర్ , రాజ్ కుమార్ రావు కాంబోలో రిలీజైన హార్రర్ కామెడీ జోనర్ సీక్వెల్ 'స్త్రీ 2' . అమర్ కౌశిక్ దర్శకత్వం వహించాడు. ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన స్త్రీ 2 తొలి రోజు నుంచి నేటి వరకు ఏదో ఒక వార్తతో నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. థియేటర్లలో రికార్డు వసూళ్లు రాబట్టిన స్త్రీ 2 రూ.600 కోట్లకుపైగా వసూళ్లతో బాక్సాఫీస్‌ను షేక్ చేస్తూనే ఉంది. థియేటర్‌లో సినిమాను మిస్సయిన వారి కోసం ఓటీటీ అప్‌డేట్ కూడా వచ్చేసింది.స్త్రీ 2 ప్రస్తుతం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులో ఉంది. అయితే ట్విస్ట్‌తో స్ట్రీమింగ్ అవుతోంది స్త్రీ 2. ప్రస్తుతానికి ఈ సినిమాను అమెజాన్‌లో చూడాలనుకుంటే.. రెంటల్ ఫీ విధానంలో రూ.349 చెల్లించాల్సి ఉంది. ఒకవేళ ఉచితంగా ఈ చిత్రాన్ని చూడాలనుకుంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే. ఈ చిత్రంలో పంకజ్ త్రిపాఠి, అభిషేక్ బెనర్జీ, అపరశక్తి ఖురానా ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటించారు. స్త్రీ 2 ఓపెనింగ్ డేన ఫైటర్, కల్కి 2898 ఏడీ (హిందీ) వసూళ్లను అధిగమించడంతోపాటు ఈ ఏడాది హిందీ సినిమాలో బిగ్గెస్ట్ ఓపెనర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. మరోవైపు రెండో వారంలోనే రూ.400 కోట్ల క్లబ్‌లోకి ఎంటరై ఈ ఏడాది అత్యధిక గ్రాస్ సాధించిన సినిమాగా నిలిచి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. ట్రేడ్ అనలిస్టుల ప్రకారం జవాన్ 57 రోజుల్లో పై ఫిగర్‌ను చేరుకుంటే.. స్త్రీ 2 మాత్రం కేవలం 34 రోజుల్లో టాప్ గ్రాసింగ్ ఫిల్మ్‌గా నిలిచిందని కూడా అప్‌డేట్ వచ్చింది. ఇక స్త్రీ 2 ఓటీటీలో రాబోయే రోజుల్లో ఎలాంటి ట్రెండ్ క్రియేట్ చేస్తుందో చూడాలంటున్నారు సినీ జనాలు.

# రా మచ్చ మచ్చ అంటున్న రామ్ చరణ్



తప్పులెవరైనా చేస్తారు కానీ చేసిన తప్పులు వెంటనే సరిదిద్దుకుంటారు చూడు వాళ్లే గొప్ప. ఇప్పుడు ఈ మాట ఎందుకొచ్చిందబ్బా అనుకుంటున్నారు కదా..? గేమ్ ఛేంజర్ టీం చేసిన ఓ పనికి ఈ మాట బాగా సూటవుతుంది ఇప్పుడు. అది తప్పు అనలేం కానీ ఫ్యాన్స్ దృష్టిలో మాత్రం అది తప్పే. కొన్ని గంటల్లోనే దాన్ని సరిదిద్దుకున్నారు టీం. అదేంటో చూద్దాం..అప్‌డేట్స్ ఇవ్వడంలోనూ కొత్త ట్రెండ్ సృష్టిస్తున్నారు గేమ్ ఛేంజర్ టీం. ఇస్తున్నట్లే అనిపిస్తుంది.. కానీ ఏం ఇస్తున్నారో అర్థం కావట్లేదు. అభిమానులు కూడా ఇదే విషయంపై కన్ఫ్యూజ్ అవుతున్నారిప్పుడు. మొన్న వినాయక చవితికి ఓ అప్‌డేట్ వచ్చింది.తాజాగా మరో అప్‌డేట్ వచ్చింది.. కానీ దాన్ని అప్‌డేట్ అనాలో లేదో అర్థం కావట్లేదంటున్నారు ఫ్యాన్స్. అప్పుడెప్పుడో జరగండి జరగండి పాట తర్వాత ఇప్పటి వరకు సినిమా నుంచి మరో అప్‌డేట్ లేదు. ఆ మధ్య ఓ పోస్టర్ విడుదల చేసారంతే.సెప్టెంబర్‌లో సెకండ్ సింగిల్ అన్నారు.. అదే ఇప్పుడు రా మచ్చ మచ్చ అంటూ ఓ లైన్ విడుదల చేసి.. ఇదే అప్‌డేట్ అన్నారు మేకర్స్. దీనిపై సోషల్ మీడియాలో సెటైర్లు వచ్చాయి. దాంతో కొన్ని గంటల్లోనే ప్రోమో డేట్‌తో ఉన్న పోస్టర్స్ రిలీజ్ చేసారు.ఇకపై ఆలస్యం ఉండదు.. వరసగా అప్‌డేట్స్ ఇస్తామంటున్నారు మేకర్స్. ఇకపై వచ్చే అప్‌డేట్స్ అన్నీ పక్కాగా ఉంటాయంటున్నారు. అక్టోబర్ 28న రా మచ్చ మచ్చ సాంగ్ ప్రోమో రానుంది. అయితే కొత్త పోస్టర్స్‌లో రిలీజ్ డేట్ లేకపోవడం ఫ్యాన్స్‌ను టెన్షన్ పెట్టే విషయం. మ్యాటర్ ఏదైనా.. రాబోయే రెండు నెలలు ప్రమోషన్స్‌తో హోరెత్తించబోతున్నారు గేమ్ ఛేంజర్ టీం.

# ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న ఐశ్వర్యరాయ్..?

బాలీవుడ్ అందాల భామ ఐశ్వర్యారాయ్ తన భర్త అభిషేక్ బచ్చన్ విడాకులు విడిపోతున్నారని ఈ మధ్య వార్తలు బాగా వినిపిస్తున్నాయి. బాలీవుడ్‌లో చూసిన ఇప్పుడు ఇదే టాక్. ఈ మధ్య ఐశ్వర్య రాయ్ కూతురితో మాత్రమే కనిపిస్తుంది. బచ్చన్ ఫ్యామిలితో ఆమె కనిపించకపోవడంతో.. ఐష్ అభిషేక్‌తో విడిపోతుందని టాక్ వైరల్ అయ్యింది. బచ్చన్ కుటుంబం ఐశ్వర్యను పూర్తిగా పట్టించుకోలేదని కూడా వినిపిస్తోంది. అనంత్ అంబానీ మరియు రాధిక మర్చంట్ వివాహం సమయంలోను ఐష్ తన కూతురు ఆరాధ్యతో కలిసి సపరేట్‌గా వచ్చారు. ఇది గమనించిన జనాలు బచ్చన్ కుటుంబంలో విభేదాలు వచ్చినట్లు అనుమానాలు వ్యక్తం చేశారు. ఇక ఐష్ అభిషేక్ విడిపోతున్నట్టు వస్తున్న వార్తల పై ఇప్పటివరకు ఇద్దరూ స్పందించలేదు.ఐష్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు.. ఆమె అందంతో పోటీ పడే భామలు లేరు అనడంలో అతిశయోక్తి లేదు. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి పేక్షకులను ఆకట్టుకుంది ఈ వయ్యారి భామ. ఇదిలా ఉంటే ఐష్ ఇటీవల పారిస్‌లో జరిగిన ఫ్యాషన్‌లో వీక్‌లో లోరియల్ బ్రాండ్ అంబాసిడర్‌గా పాల్గొంది. అయితే ఈ ఫ్యాషన్‌లో వీక్‌లో ఐష్ చాలా డిఫరెంట్ గా కనిపించింది. ఆమె ముఖంలో చాలా తేడా కనిపించింది. దాంతో నెటిజన్లు ఆమె ఫేస్‌పై షాకింగ్ కామెంట్స్ చేశారు.అయితేఐష్ పై వస్తున్న ట్రోల్స్ నేపథ్యంలో రెడ్డిట్ అనే యాప్ లో ఓ షాకింగ్ విషయాన్నీ పోస్ట్ చేశారు. ఇందులో ఐశ్వర్య అనారోగ్య సమస్యలతో పోరాడుతుందని.. ఆమె ఓ ప్రాణాంతకమైన వ్యాధితో పోరాడుతుందని, అనారోగ్య సమస్యల కారణంగా ఆమె ఎలాంటి మెడిసిన్ కూడా తీసుకోలేకపోతుందని తెలిపారు. అందుకే ఆమె ముఖం అలా అయ్యిందని ఆ పోస్ట్ లో రాసుకొచ్చారు. దాంతో ఐశ్వర్య ఫ్యాన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా ఐష్ ఫ్యాన్స్ రియాక్ట్ అవుతున్నారు. నిజంగానే అనారోగ్య సమస్యలు వచ్చాయా..? లేక రూమర్ ఏమైనా క్రియేట్ చేస్తున్నారా.? అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ వార్తలో నిజమెంత అన్నది తెలియాల్సి ఉంది. ఇవి కేవలం రూమర్స్ మాత్రమే అవ్వాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.







# తమ్ముడి కోసం అక్క పోరాటం..

## అలియా భట్ 'జిగ్రా' ట్రైలర్ రిలీజ్

రాకీ ఔర్ రాణి కి ప్రేమ్ కహానీ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత బాలీవుడ్ నటి అలియా భట్ నటిస్తున్న తాజా చిత్రం 'జిగ్రా' ఈ సినిమాను ధర్మ ప్రోడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, అలియా భట్, షాహీన్ భట్ సోమెన్ మిశ్రా సంయుక్తంగా నిర్మిస్తుండగా.. మౌనిక ఓ మై డార్లింగ్ సినిమా ఫేం వసన్ బాల దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా దసరా కానుకగా అక్టోబర్ 11న విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడటంతో ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. ఇదిలావుంటే తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు.ఈ ట్రైలర్ చూస్తుంటే.. బ్రదర్, సిస్టర్ సెంటిమెంట్‌తో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. రాఖీ కట్టి తన అక్కకు ఏ కష్టం వచ్చిన చూసుకుంటాను అంటారు సోదరులు. కానీ ఇక్కడ తన తమ్ముడికి కష్టం వస్తే.. అతనికి ఎలాంటి హానీ జరగకుండా కాపాడుకుంటానని అలియా భట్ ఒక అక్కగా ప్రమాణం చేస్తుంది. అయితే అసలు తన తమ్ముడికి వచ్చిన కష్టం ఏంటి. అక్కగా అలియా ఏం చేసింది అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. 'ఆర్చీస్' చిత్రంలో కీలక పాత్ర పోషించినవేదాంగ్ రైనా అలియా భట్ తమ్ముడిగా నటిస్తుండగా.. టాలీవుడ్ నటుడు రాహుల్ రవీంద్రన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు.

# దేవర' ఫీవర్.. వరల్డ్ వైడ్‌గా ఎన్ని థియేటర్లలో రిలీజ్ అవుతుందంటే.?



ప్రపంచవ్యాప్తంగా దేవర ఫీవర్ మొదలవుతున్న విషయం తెలిసిందే. ఆరేండ్ల తర్వాత తమ అభిమాన హీరో సోలోగా వస్తుడటంతో అటు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ సినిమా ఎలా ఉంటుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. జనతా గ్యారేజ్ తర్వాత ఎన్టీఆర్ – కొరటాల శివ కాంబోలో ఈ సినిమా రానుండటం.. అనిరుధ్ సంగీతం అందిస్తుడటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాకు సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్స్ స్టార్ట్ అవ్వగా.. హాట్ కేకుల్లా అమ్ముడయిపోయాయి. అయితే ఈ సినిమా ఎన్ని థియేటర్లలో అనే దానికి సంబంధించి ప్రస్తుతం ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా 7000 లకుపైగా విడుదల చేయబోతున్నట్లు సమాచారం. దీంతో ఆర్ఆర్ఆర్ తర్వాత ఆ రికార్డు అందుకున్న సినిమాగా దేవర నిలవబోతుంది. ఆర్ఆర్ఆర్ సినిమాను ప్రపంచవ్యాప్తంగా 10,200 థియేటర్లలో రిలీజ్ చేశారు. తెలుగు రాష్ట్రాల్లో తెల్లవారు జామున 1.08 గంటలకు స్పెషల్ షోస్‌ను ఓవర్సీస్‌తో పాటు సమానంగా ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేశారు మేకర్స్.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**